హైదరాబాద్ వార్త



# భాగ్య నగరానికి సంక్రాంతి శోభ

ఆకట్టుకున్న గంగిరెద్దుల విన్యాసాలు..
నింగికేగిన కైట్ ఫెస్టివల్

రంగు రంగుల రంగవల్లులు. గొబ్బెమ్మలు, గంగిరెద్దులు, బోగిపండ్లతో నగరవాసులు సంక్రాంతికి స్వాగతం పలికారు. ఓ వైపు పెద్ద సంఖ్యలో సొంత ఊళ్లకు తరలివెళ్లినా..ఇక్కడ ఉన్నవారు పండగ సంబరాల్లో మునిగిపోయారు.ఆదివారం భోగి, సోమవారం మకర సంక్రాంతి, మంగళవారం కనుమ పండగకు రంగం సిద్ధం చేసుకుంటున్నారు. ఏ ఇంట్లో చూసినా పిండి వంటల ఘుమఘుమలు..బంధువులు, ఆత్మీయుల హడావుడితో ఇంటింటా సంక్రాంతి శోభ సంతరించుకుంది. మరోవైపు శిల్పారామంలో సంక్రాంతి పండగ ఉట్టిపడేలా సాంస్కృతిక ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. భారీ సంఖ్యలో నగరవాసులు వీటిని తిలకించి సందడి చేశారు.

శనివారం రాష్ట్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో అంతర్జాతీయ కైట్ ఫెస్టివల్‌తో పాటు స్వీటు ఫెస్టివల్ నిర్వహించింది. మూడేళ్ల విరామం తర్వాత నిర్వహించిన ఈ వేడుకల్లో 16 దేశాల నుంచి వచ్చిన అతిథులతో ఘనంగా ప్రారంభమైంది. డిజిటల్ పతంగి, డ్రోన్ పతంగి, డ్రాగన్ పతండి, జెంట్ పతంగి..ఇలా స్పెషల్ కైట్స్ ఈ ఫెస్టివల్‌లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.







మాదాపూర్ శిల్పారామం లో గంగిరెద్దు విన్యాసాలు





గంగిరెద్దుతో మహిళలు, హరిదాసులతో ఓ మహిళ



కైట్ ఫెస్టివల్‌లో డబ్బు వాయిస్తున్న విదేశీ మహిళ



## 21న శ్రీవారి తిరుమల మహా పాదయాత్ర ప్రారంభం

సైఫాబాద్, జనవరి 13 ప్రభాతవార్త: లక్ష్య సాధన ఫౌండేషన్ ఆధ్వర్యంలో గడప-గడపకు 'గోవు.. గోవిందుడు.. గీత' అనే నినాదంతో శ్రీవారి తిరుమల మహా పాదయాత్ర ఈ నెల 21వ తేదీన కుకట్‌పల్లి నుంచి ప్రారంభిస్తున్నామని పలువురు అధ్యాత్మిక వేత్తలు తెలిపారు. శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గట్టు అరుంధతి రంగాచార్యులు, ఫౌండేషన్ ఛైర్మన్ రాజు, అచ్యుతరావు, ప్రభాకర్‌జీ, బడే సాబ్, శిల్పారెడ్డి తదితరులు మాట్లాడుతూ ఈ మహా పాదయాత్ర 40 రోజుల పాటు అంగరంగ వైభవంగా కొనసాగి మార్చి 3వ తేదీ నాటికి తిరుమల చేరుకుంటుందన్నారు. పాదయాత్రలో గడప-గడపకు భగవద్గీత అందించడం, ప్రతిగ్రామంలో సామూహిక గీతాపారాయణం చేయడం, శ్రీవేంకటేశ్వరస్వామి కళ్యాణం, ముత్యాల తలంబ్రాలు పంపిణి, ప్రసాద వితరణ, మానవ విలువలు, కుటుంబ విలువలు తదితర కార్యక్రమాలపై అవగాహన కల్పిస్తామన్నారు.

## తెలంగాణ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను సమర్థిస్తూ అఫిడవిట్ దాఖలు చేయాలి

మందకృష్ణ మాదిగ



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మందకృష్ణ మాదిగ

సికింద్రాబాద్, జనవరి 13 ప్రభాతవార్త: ఎస్సీ వర్గీకరణ కీలక దశలో ఉన్న ఈ తరుణంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎస్సీ వర్గీకరణను సమర్థిస్తూ అఫిడవిట్ దాఖలు చేయాలని ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ డిమాండ్ చేశారు. ఈనెల 17న సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్ ఆధ్వర్యంలో ఏడుమంది సిట్టింగ్ జడ్జిలతో విచారణ జరుగనుందని ఆయన తెలిపారు. పార్సీగుట్టలోని ఎమ్మార్పీఎస్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం తరపున సీనియర్ అడ్వొకేట్‌ను నియమించాలని, అలాగే కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే చేత కేంద్ర ప్రభుత్వానికి వర్గీకరణపై లేఖ రాయించాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలిసి ఎస్సీ వర్గీకరణపై మాట్లాడిన ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్, ఎమ్మెల్యేలు మందుల శ్యామ్యూల్, వేముల వీరేశం, సత్యనారాయణలకు మందకృష్ణ మాదిగ ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తెలంగా రాష్ట్రంలో మాదిగలకు ప్రాధాన్యతను కల్పించే క్రమంలో కడియం శ్రీహరి స్థానంలో ఎమ్మెల్సీ పదవిని మాదిగలకు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు.

## గణేష్ టెంపుల్ హుండీ లెక్కింపు



కంటోన్మెంట్, జనవరి 13 ప్రభాతవార్త: సికింద్రాబాద్ గణేష్ టెంపుల్ హుండి లెక్కింపులో రూ. 30లక్షల 40వేల 232 లభించాయి. మూడు నెలలకు గాను హుండిలో భక్తులు వేసిన నగదును దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ కె. కృష్ణ, సికింద్రాబాద్ ఇన్‌స్పెక్టర్ మహేందర్ గౌడ్, కార్యానిర్వాహక కార్యాదర్శి వినోద్‌రెడ్డి, ట్రస్ట్‌బోర్డు ఛైర్మన్ వోదెల సత్యనారాయణ, జైరాజ్, హనుమంత యాదవ్, శ్రీశైలం, అశోక్ కుమార్, రామ్‌మోహన్, వజీర్ మోహన్, వినోద్, పద్మజల సమక్షంలో హుండీని లెక్కించారు.

## నగర సాయుధ బలగాలే హైదరాబాద్ సిటీ పోలీస్ బలం : నగర సిపి శ్రీనివాస్ రెడ్డి

రాజధాని నగర రక్షణలో హైదరాబాద్ నగర సాయుధ బలగాల పాత్ర చాలా ముఖ్యమైనదని నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి అన్నారు.పాతనగరం పెట్లాబుర్జు సిఎఆర్ హెడ్ క్వార్టర్స్‌లోని మైదానంలో శనివారం వివిధ భాగాలకు చెందిన పోలీస్ బలగాలతో సెరిమొనియల్ ఫరేడ్ నిర్వహించారు. మిగతా సిటీ 3వ పేజీలో

# కారు వెనుక కారు

## హైవే ఫుల్ ట్రాఫిక్

## రైళ్లు, బస్సుల్లో సీట్ల కోసం పాట్లు

**అడ్డగోలుగా ప్రైవేటు నిలువు దోపిడీ..**

**ప్రైవేటు ట్రావెల్స్‌పై నియంత్రణ లేక రవాణా శాఖ చేష్టలుడిగి చూస్తోంది. సంక్రాంతి పర్వదానాల్లో భారీగా వసూళ్లకు పాల్పడుతున్నా అధికారులు నియంత్రించలేకపోతున్నారు. ఆర్టీసి బస్సుల్లో టిక్కెట్ల ధరలతో పోల్చితే ప్రైవేటు బస్సుల్లో మూడురెట్లు అధికంగా వసూళ్లు చేస్తున్నారు. వైజాగ్, శ్రీకాకుళం, వలాస, విజయనగరం లాంటి సుదూర ప్రాంతాల రైళ్లు మూడు నెలల క్రితమే నిండిపోయాయి. దీంతో సంక్రాంతికి సొంతూళ్లకు వెళ్లానుకునే వారు ప్రైవేటు ట్రావెల్స్‌ను ఆశ్రయిస్తున్నారు. హైదరాబాద్-వైజాగ్‌కు రైలులో థర్డ్ ఏసీ రూ.1200 వరకు ఉంటే స్లీపర్ బస్సుల్లో రూ.3500-4000 వసూలు చేస్తున్నారు. నాన్ ఏసీ బస్సుల్లో రూ.2500-3000 మధ్య ఉన్నాయి. నలుగురున్న కుటుంబానికి బస్సుల్లో రానుపోను రూ.20వేలపైన ఖర్చవుతోంది. దూర ప్రాంతాలకు స్లీపర్ బస్సుల్లోనే వెళ్లానుకుంటున్నారు కాబట్టి నలుగురున్న కుంటుంబానికి రానుపోను రూ.30వేలపైనే వెచ్చించాల్సి వస్తోంది. ఆన్‌లైన్ ద్వారా టిక్కెట్ బుక్ చేసుకునే వెసులుబాటున్న యాప్‌లలో ఈ దందా యథేచ్ఛగా నడుస్తోంది.**



హైదరాబాద్, జనవరి 13 ప్రభాతవార్త : సిటీ ఖాళీ అయ్యే కొద్దీ జాతీయ రహదారులపై ట్రాఫిక్ అంతకంతకూ పెరుగుతోంది. లక్షల సంఖ్యలో వాహనాలు ఏపీ, తెలంగాణ జల్లాల వైపు దూసుకెళుతున్నాయి.కారు వెనుక కారు అన్నట్లు..జాతీయ రహదారుల్లో ట్రాఫిక్ ఉంటోంది.కార్లతో పాటు ప్రైవేటు, ఆర్టీసి బస్సులు, టూ వీలర్స్‌పై వెళ్లే వారితో హైవే మొత్తం కిటకిటలాడుతుంది. ఇక రోడ్ల పక్కన హోటల్స్, టీ స్టాల్స్ అయితే ఫుల్ రష్‌గా నడుస్తున్నాయి. శనివారం సెలవు కలిసి రావటంతో తెల్లవారు జాము నుంచే లక్షల మంది సొంతూళ్లకు బయలుదేరి వెళుతున్నారు. ఉదయం పొగ మంచు ఉండటంతో.. ఎక్కువ మంది ఆరు నుంచి ఏడు గంటల మధ్య నగరం నుంచి బయలుదేరారు. దీంతో రష్ ఒక్కసారిగా విపరీతంగా పెరిగింది. ముఖ్యంగా హైదరాబాద్ టూ విజయవాడ, హైదరాబాద్ టూ వరంగల్, హైదరాబాద్ టూ కరీంనగర్.. జాతీయ రహదారులపై విపరీతమైన రద్దీ ఉండగా..ఇక చౌటుప్పల్, పంతంగి టోల్ గేటు దగ్గర అయితే విజయవాడ వైపు ఎక్కువ బూత్‌లు పెట్టారు. ఎనిమిది బూత్‌లు ఓపెన్ చేసినా..ట్రాఫిక్ ఎక్కువగానే ఉంది. ఫాస్ట్ ట్యాగ్ ఉన్నా..టోల్ గేటు దాటటానికి కనీసం 15 నుంచి 20 నిమిషాల సమయం పడుతుందని అంటున్నారు వాహనదారులు. ఎపిఎస్ ఆర్టీసి, టిఎస్ ఆర్టీసి ఎపిలోని పలు ప్రాంతాలకు హైదరాబాద్ నుంచి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేసింది. సొంత వాహనాలు కార్లు, బైక్‌లు ఇత వాహనాలు ఉన్నవారు తమతమ వాహనాల్లో గ్రామాలకు వెళుతున్నారు. కాగా, ఎల్బీనగర్ నుంచి దండు మల్కాపురం వరకు ఆరు వరుసల రహదారి విస్తరణ పనులు జరుగుతుండటంతో పలుచోట్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడుతోంది.

**విమానాలు ఫుల్..చుక్కాల్లో ఫ్లైట్ చార్జీలు..**

సంక్రాంతి పండుగ ప్రయాణ సందడి ఆకాశయానంపై కూడా పడింది.ప్రధానంగా రాజమండ్రి, విశాఖపట్నం, విజయవాడకు హైదరాబాద్ నుంచి బయలుదేరే విమానాలు ప్రయాణికులతో రద్దీగా ఉంటున్నాయి. శనివారం, ఆదివారం, సోమవారాల్లో ఆయా ప్రాంతాలకు వెళ్లాల్సిన విమానాల్లో దాదాపుగా సీట్లన్నీ బుక్ అయ్యాయి.దీంతో ప్రయాణ చార్జీలు చుక్కలనంటుతున్నాయి. విశాఖపట్టానికి సాధారణ సమయాల్లో మూడు వేల నుంచి నాలువేల రూపాయలు ఉండగా ఇప్పుడు ఏకంగా రూ.30వేలకు పైచిలుకు చార్జీలు వసూలు చేస్తున్నారు. విజయవాడ, రాజమండ్రి వెళ్లే విమానాల్లో కూడా కనీసం రూ.15వేలకు తగ్గకుండా చార్జీలున్నాయి. ఇందులో కూడా నేరుగా కాకుండా వయా ఢిల్లీ, బెంగళూరు తదితర ప్రాంతాల నుంచి వెళ్లే విమనాలు మాత్రమే ఎక్కువ సంఖ్యలో అందుబాటులో ఉన్నాయి. వీటిలో ప్రయాణ సమయం కనీసం 10 నుంచి 16 గంటల వరకు ఉంది.

# రసవత్తరంగా బండ్లగూడ కార్పొరేషన్

**బండ్లగూడ కార్పోరేషన్‌లో రసవత్తరంగా సాగుతున్న రాజకీయం**

**కార్పొరేటర్ల తీరుపై ఆగ్రహంగా ఉన్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్**

**గుర్తింపు కోసం ఇంకెన్నేళ్లు వేచి ఉండాలంటున్న లతాప్రేమ్‌గౌడ్**



బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ మేయర్ పీఠంపై గురిపెట్టిన మద్దెల లతా ప్రేమ్‌గౌడ్

నార్సింగి, జనవరి 13 ప్రబాతవార్త : రంగారెడ్డి జిల్లాలోని బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్‌లో రాజకీయం రసవత్తరంగా మారింది. ఈ కార్పోరేషన్‌లో ఉన్న 22.మంది కార్పోరేటర్లలో 16.మంది మేయర్ మహేందర్‌గౌడ్‌ను పీఠం నుంచి దించేయాలని జట్టు కట్టారు. బిఆర్ఎస్ పార్టీకి చెందిన వారే మెజారిటీగా ఉన్న ఈ కార్పోరేషన్‌లో బిఆర్ఎస్ నుంచే మేయర్‌గా ప్రాతినిథ్యం వహిస్తున్న మహేందర్‌గౌడ్‌ను దించేయాలని పకడ్బంధీ వ్యూహం పన్నారు. ఏకంగా జిల్లా కలెక్టర్‌ను కలిసి అవిశ్వాస నోటీసును అందజేసి, క్యాంపు రాజకీయాలకు తెరలేపారు. రెండు దశాబ్దాలుగా ప్రకాశ్‌గౌడ్‌కు ప్రధాన అనుచరుడిగా కొనసాగుతు వస్తున్న కార్పోరేటర్ మద్దెల లతా భర్త ప్రేమ్ కుమార్ గౌడ్ బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్ పీఠానికి గురి పెట్టారు. బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి అన్ని పార్టీలకు చెందిన కార్పోరేటర్లను ఏకతాటిపైకి తీసుకు వచ్చి క్యాంపు రాజకీయాలను ప్రారంభించారు. ఈ తతంగంను అంతా గమనిస్తున్న రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పలువురు కార్పోరేటర్లకు నేరుగా ఫోన్‌లు చేసి అవిశ్వాసంపై వెనక్కి తగ్గాలని సూచించారు. బండ్లగూడ గ్రామానికి చెందిన ఓ పెద్ద మనిషిని రంగంలోకి దింపి అవిశ్వాసం పెట్టిన కార్పోరేటర్లను దారికి తీసుకు వచ్చే బాధ్యతను ఎమ్మెల్యే అప్పగించారు. స్వయంగా ఎమ్మెల్యే మాట్లాడినా వెనక్కి తగ్గని కార్పోరేటర్లు పెద్ద మనిషి ద్వారా వెనక్కి వచ్చే అవకాశాలే కనిపించడం లేదు. ఇక మేయర్ మహేందర్‌గౌడ్, మరో కార్పోరేటర్ సాగర్‌గౌడ్‌లు సైతం కార్పోరేటర్లను వెనక్కి రప్పించాలని తమ శక్తికొలది ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పుడు బండ్లగూడ జాగీర్ కార్పోరేషన్‌తో పాటు రాజేంద్రనగర్ నియోజకవర్గం అంతా మేయర్‌పై అవిశ్వాస తీర్మాణంపైనే చర్చలు జరుగుతున్నాయి. నలుగురు ఎక్కడ కలిసినా ఈ అంశంపైనే మాట్లాడుకుంటున్నారు. అవిశ్వాసం పెట్టడం సరికాదని కొందరు, సమర్థులకు అవకాశాలు ఇవ్వకపోతే ఇలాంటివే జరుగుతాయని మరికొందరు తమ తమ అభిప్రాయాలను వెలిబుచ్చుతున్నారు. మొత్తంమ్మీద బండ్లగూడ రాజకీయం రసవత్తరంగా మారింది. ఎమ్మెల్యే రంగంలోకి దిగి అవిశ్వాసంను వీగిపోయేలా చేస్తారా? కార్పోరేటర్లు అవిశ్వాసంలో నెగ్గి తమ పంతంను నెగ్గించుకుంటారా? వేచి చూడాల్సిందే మరి.

మిగతా సిటీ 3వ పేజీలో



సంక్రాంతి ముగ్గులు వేసిన మహిళాతో బిఆర్ఎస్ నాయకురాలు శాంతిదేవి



జీహెచ్ఎంసీ సికింద్రాబాద్ జోనల్ కార్యాలయ ప్రాంగణంలో ముగ్గుల పోటీలు

## ముగ్గుల పోటీలు

జియాగూడ, జనవరి 13 ప్రభాతవార్త: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మహిళాలు, విద్యార్థినులు ముగ్గులు వేశారు.ఈ ముగ్గులను గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ నాయకురాలు శాంతిదేవి పాల్గొన్ని పరిశీలించారు. విద్యార్థినులు బహుమతులను అందచేశారు.

**చిన్నారులకు గాలి పటాలను పంపిణి..** సంక్రాంతి పండుగను పురస్కరించుకుని ప్రతియేటా మాదిరగానే ఈయేడు కూడా బాలవీర్ భక్త సమాజ్ ఆద్వర్యంలో చిన్నారులకు తెలంగాణ లింగ్విస్టిక్ మైనార్టీసెల్ యూత్ ఛైర్మన్ మురళీమోహన్ అశోక్‌సింగ్ గాలిపటాలను అందచేశారు.

**సికింద్రాబాద్..** జీహెచ్‌ఎంసీ సికింద్రాబాద్ జోనల్ కార్యాలయ ప్రాంగణంలో బీఎంఈయూ రికగ్నైజ్డ్ యూనియన్ అధ్యక్షుడు శంకర్ ఆధ్వర్యంలో సంక్రాంతి సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీ నిర్వహించారు. ఈ కార్యాక్రమంలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యాక్రమంలో జహంగీర్, నర్సింగ్‌రావు, పండు, జగదీష్, సాయిబాబా, రమేష్ తదితరులు పాల్గొన్నారు.



మణికొండ మున్సిపాలిటీలో సంక్రాంతి సందర్భంగా ముగ్గుల పోటీలలో విజేతలుగా నిలిచిన వారిని అభినందిస్తున్న ఛైర్మన్ కస్తూరి నరేందర్ ముదిరాజ్



పిఆర్‌నగర్ నీలిమా ఆసుపత్రి సంక్రాంతి పండుగ సందర్భంగా ముగ్గులు పోటీల్లో పాల్గొన్న మహిళలు

## రంగురంగుల ముగ్గులు

యూసుఫ్‌గూడ, జనవరి 13, ప్రభాతవార్త : సంక్రాంతి పండుగను పురస్కరించుకుని శనివారం పాండురంగా నగర్‌లోని నీలిమ ఆసుపత్రి వద్ద మహిళలు రంగురంగుల ముగ్గులు వేశారు. మిగతా 3వ పేజీలో

# గౌడులకు పెద్దపీట వేస్తాం

**కల్లుగీత క్యాలెండర్ ఆవిష్కరణలో మంత్రి పొన్న ప్రభాకర్ గౌడ్**

హైదరాబాద్, జనవరి 13 ప్రభాతవార్తః కాంగ్రెస్ ప్రభుత్వం గౌడులకు పెద్దపీట వేస్తుందని, మెనిఫెస్టోలో పెట్టిన విధంగా తక్షణమే జనగామ జిల్లాకు సర్దార్ సర్వాయి పాపన్న పేరు పెడతామని రాష్ట్ర రవాణ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్న ప్రభాకర్ గౌడ్ తెలిపారు. తెలంగాణ గౌడ కల్లుగీత వృత్తిదారుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు అయిలి వెంకన్న గౌడ్ రూపొందించిన క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. తెలంగాణ గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ చైర్మన్ బాలగౌని బాల్‌రాజ్ గౌడ్, వర్కింగ్ చైర్మన్ యెలికట్టె విజయ్‌కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ గడ్డమీద విజయ్‌కుమార్ గౌడ్, పుంజాల హరిచరణ్ గౌడ్ పోతగాని ఐలయ్య గౌడ్ సమక్షంలో క్యాలెండర్ ఆవిష్కరణ జరిగింది. ఈ సందర్భంగా మంత్రి పొన్న ప్రభాకర్ గౌడ్ మాట్లాడుతూ వైన్స్ షాపుల్లో 25శాతం రిజర్వేషన్‌లు అమలు చేస్తామని, కల్లుగీత వృత్తి రక్షణకు తగిన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ప్రత్యేక బీసీ సంక్షేమానికి రూ. 20వేల కోట్లు కేటాయిస్తామని, బడుగు, బలహీన వార్గాల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పొన్న ప్రభాకర్ గౌడ్ పేర్కొన్నారు. ఈ కార్యామకంలో అంబాల నారాయణ గౌడ్, ప్రేమ్‌దాస్ గౌడ్, సూగూరి దుర్గయ్య గౌడ్, తాళ్ల శ్రీశైలం గౌడ్, కందుకూరి రామా గౌడ్, గోదా వెంకటేశం గౌడ్, మాల్యాల రాజు గౌడ్, కొత్త నవీన్ గౌడ్, కేశమోని శ్రీనివాస్ గౌడ్, బార్ అండ్ రెస్టారెంట్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు దామోదర్ గౌడ్, రాజు గౌడ్, కోట్ల కృష్ణయ్య గౌడ్, బీసీ పొలిటికల్ జేఏసీ చైర్మన్ రాచాల యకుగంధర్ గౌడ్, మోగుళ్ళ అశోక్ గౌడ్, నాచగోని రాజయ్య గౌడ్, కోట శ్రీనివాస్ గౌడ్, పీసీసీ రాష్ట్ర నాయకుడు బబ్బూరి బిక్షపతి గౌడ్, రౌతు వెంకటేశ్ గౌడ్, వంగాల బాల్‌రాజ్ గౌడ్ బూపతి నారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



**తెలంగాణ గౌడ కల్లుగీత వృత్తిదారుల సంఘం క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్**

# వైభవంగా అమ్మంగి జంట కవితా సంపుటిల ఆవిష్కరణోత్సవం

రవీంద్రభారతి, జనవరి 13 ప్రభాతవార్త : సాహిత్యమీద ఆసక్తి మక్కువతో రచనలు ప్రారంభించి పుస్తకాలుగా పాఠకులకు అందజేస్తున్న సాహిత్యవేత్తల ఆస్తి వారి పుస్తకాలేనన్న తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి ఛైర్మన్ డా. నందిని సిధారెడ్డి నేడు ఇళ్లల్లో ఆ పుస్తకాలనే దాచుకోవడంలో ఏర్పడుతున్న దుస్థితి బాధాకరమైన విషయమని, అదొక ఇల్లేకాదని ఆవేదన తెలుపుతూ నేడు తండ్రి కూతుర్లు ఇద్దరూ రచయితలే కాబట్టి ఈ పరిస్థితి నెలకొనకపోవచ్చన్న ఆశాభావాన్ని వ్యక్తపరిచారు. మాట్లాడని మల్లెమొగ్గవంటి అమ్మంగి కుటుంబంలో కవులు వెల్లివిరయడం అమోఘమని, ఆయన కవితా సంపుటిని అంకితం తీసుకోవడం నాకొక పెద్దకానుకేనని స్పష్టం చేశారు. ఆయన కవితల్లోని పంక్తులు చాలా చమత్కారంగా, హాస్యభరితం, సున్నితత్వంగా ఉన్నాయని, పుస్తకంలోని కొన్ని కవితలను చదివి వినిపించి పాఠకుల్లో ఆసక్తిరేపారు. జయమిత్ర సాహిత్య సాంస్కృతిక వేదిక ఆధ్వర్యంలో రవీంద్రభారతి లోని సమావేశ మందిరంలో ఆచార్య జి.చెన్నకేశవరెడ్డి సభాధ్యక్షతన ప్రముఖ రచయిత డా. అమ్మంగి వేణు గోపాల్, కవితాస్వామిలు రచించిన ముఖచిత్రం, ముందడుగు కవితా సంపుటిల ఆవిష్కరణోత్సవానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డా. నందిని సిధారెడ్డి విశిష్ట అతిథులు పి.లక్ష్మీనారాయణ, డా. తిరునగరి దేవకీదేవి, గంటా జలంధర్‌రెడ్డి, డా. సూర్యప్రకాశరావు తదితరులతో కలిసి అమ్మంగి కవితాస్వామి రచించిన కవితా సంపుటి ముందడుగును ఆవిష్కరించి టి.వి.నరసింహస్వామిని తొలిప్రతిని అందజేయగా ప్రముఖ రచయిత డా. ఏనుగు నరసింహారెడ్డి అమ్మంగి వేణుగోపాల్ రచించిన ముఖచిత్రం కవితా సంపుటిని ఆవిష్కరించి తొలిప్రతిని డా. నందిని సిధారెడ్డి అందజేశారు.

# అధిష్ఠానం ఆదేశిస్తే మల్కాజ్‌గిరి ఎంపీగా పోటీ చేస్తా: ఎమ్మెల్యే మల్లారెడ్డి

కంటోన్మెంట్, జనవరి 13 ప్రభాతవార్తః నేను 71 ఏళ్ల ఉన్నప్పటికీ ఎంత స్మార్ట్‌గా ఉన్నానో చూడండని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి అన్నారు. సంక్రాంతి పర్వదిన సందర్భంగా బోయినపల్లిలో బీఆర్ఎస్ నేతల చిన్నారులకు గాలిపటాలను పంపిణీ చేశారు. ఈ కార్యాక్రమంలో పాల్గొన్న మల్లారెడ్డి పిల్లలకు గాలిపటాలను అందజేశారు. అంతే కాకుండా పిల్లలతో కలిసి గాలిపటాలను ఎగురవేసి సంబరపడ్డారు. అనంతరం మల్లారెడ్డి మీడియాతో మాట్లాడుతూ తాను గోవాకు కుటుంబ సభ్యులతో కలిసి వెళ్లానని, ప్యారాచూట్ అడ్వెంచర్ చేశానని, అండర్ వాటర్ సీలోకి వెళ్లానని, సముద్రంపై చక్కెర్లు కొట్టానని, బాగా ఎంజాయ్ చేశానని చెప్పారు. నేను ఇలాగే బెయింటైన్ చేస్తానని, అందరూ కూడా నాలా చేయాలని సూచించారు. మూడు పూటలు తిని సమ్ములంగా పడుకోవడం కాదని, ఆరోగ్యం చాలా ముఖ్యమన్నారు. నేను 71 ఏళ్లు ఉన్నప్పటికి ఎంత స్మార్ట్‌గా ఉన్నానో చూసుకొండి అన్నారు. ప్రొటీన్ ఫుడ్ తీసుకోవాలని సూచించారు. మల్కాజ్‌గిరి లోక్ సభ స్థానం నుంచి అధిష్టానం ఆదేశిస్తే నేను కూడా నిలబడతానని స్పష్టం చేశారు.

# కులగణనపై ప్రకటనపై 5, 6 తేదీల్లో 'చలో ఢిల్లీ'

**రాజ్యసభ సభ్యుడు ఆర్.కృష్ణయ్య హెచ్చరిక**



**సమావేశంలో వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఆర్.కృష్ణయ్య**

సైఫాబాద్, జనవరి 13 ప్రభాతవార్త:వచ్చే లోక్‌సభ ఎన్నికల్లోగా కులగణనపై ప్రకటన చేయాలని, జనగణనలో కులగణన చేయాలని, పార్లమెంట్‌లో బిసి బిల్లును ప్రవేశపెట్టాలని, బిసి ఉద్యోగులకు పదోన్నతుల్లో రిజర్వేషన్‌లు కల్పించాలని, కేంద్ర బడ్జెట్‌లో బిసిలకు 2 లక్షల కోట్లు కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 5, 6 తేదీలలో 'చలో ఢిల్లీ' పార్లమెంట్ ముట్టడి చేపడుతున్నామని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ప్రకటించారు. ఈ చలో ఢిల్లీ కార్యక్రమానికి ఏపి, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు తదితర రాష్ట్రాల నుంచి వేలాది మంది బిసిలు పాల్గొంటారని, అలాగే ప్రతి బిసి ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. శనివారం నాడిక్కడ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆర్.కృష్ణయ్య చలో ఢిల్లీకి సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించి మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం తక్షణమే పార్లమెంట్‌లో బిసి బిల్లు ప్రవేశపెట్టి బిసిలకు చట్ట సభలలో రిజర్వేషన్‌లు కల్పించాలని గత మూడు దశాబ్ధాలుగా అనేక పోరాటాలు నిర్వహించి, ప్రధాన మంత్రులు, ప్రతిపక్ష పార్టీల నేతలు, ఎంపిలను కలిసి విజ్ఞప్తి చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో బిసి నాయకులు గుజ్జ కృష్ణ, నీల వెంకటేష్, సి.రాజేందర్, అనంతయ్య, పి.సుధాకర్, టి.రాజకుమార్, లింగయ్యయాదవ్, వేముల రామకృష్ణ, నర్సింహ్మాగౌడ్ పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు శాయ శక్తుల కృషి చేయండి : బండి రమేష్



**పార్టీలోకి స్వాగతిస్తున్న బండి రమేష్**

కెపిహెచ్‌బి కాలనీ, జనవరి 13, ప్రభాతవార్త : కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ సమక్షంలో మూసాపేట్ డివిజన్ కంటెస్టెంట్ కార్పోరేటర్ గోపిశెట్టి రాఘవేందర్, డివిజన్ అధ్యక్షులు సతీష్‌గౌడ్ ఆధ్వర్యంలో పాండురంగ నగర్ కాలనీ మాజీ అధ్యక్షులు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సర్దార్ ఇంద్రజిత్‌సింగ్, వాసు, మహాదేవ్, విద్యాసాగర్, రాజేశ్వరరావు, సతీష్, దినేష్, 30మంది బిఆర్ఎస్ నాయకులు పార్టీలో చేరగా కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పార్టీ కండువా కప్పి పార్టీలో సాధనంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం యొక్క విధివిధానాలు, సంక్షేమ పథకాలు అమలు తీరుకి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్యనిర్వాహక అధ్యక్షులు మల్లేష్ యాదవ్, బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు తూము వేణు, తూము సంతోష్, సీనియర్ నాయకులు శ్రీనివాస్, నరసింహాయాదవ్, డివిజన్ ఉపాధ్యక్షులు సుధాకర్‌రెడ్డి, బిక్షపతి ముదిరాజ్, నరసింహులు, ప్రతాప్, బాలరంగప్ప, తెలంగాణ రాష్ట్ర ఎన్ఎస్‌యుఐ ప్రధాన కార్యదర్శి సయ్యద్ మిస్బావుద్దీన్, యువజన కాంగ్రెస్ డివిజన్ అధ్యక్షులు సచిన్, పల్లపు వేణు, కిరన్ సాయి, సాత్విక్, నయీమ్, కావేటి నాగార్జున, నజీర్, మోసిన్, వెంకట్‌రెడ్డి, శేఖర్‌గౌడ్, రూపేష్, ఎన్ఎస్‌యుఐ మేడ్చల్ జిల్లా కార్యదర్శి వంశీ, సాయి, జాకీర్ పాల్గొన్నారు.

# సీతారం బాగ్ ఆలయంలో వేడుకలు

సైఫాబాద్, జనవరి 13 ప్రభాతవార్త: ఈ నెల 22న అయోధ్యలో రాం లాలా ప్రాణ్ ప్రతిష్ఠా మహోత్సవాన్ని పురస్కరించుకుని నగరంలోని సీతారాం బాగ్ ఆలయంలో శ్రీసీతారామ్ మహారాజ్ సంస్థాన్, దేవాలయ రక్షణ సమితి సంయుక్త ఆధ్వర్యంలో శ్రీరామ ఆలయ ప్రారంభోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నామని రక్షణ సమితి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కంభలేకర్‌సందీప్ తెలిపారు. ఈ మేరకు శనివారం బషీర్‌బాగ్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఇందుకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. భక్తులు సీతారాం బాగ్ ఆలయానికి వేలాదిగా వచ్చి శ్రీరాముని కోసం దీపాలను వెలిగించాలని, అయోధ్య రామ మందిరం ప్రారంభోత్సవంలో పాల్గొని రాముల వారిని పూజించి, హనుమాన్ అశీస్సులు పొందాలని సూచించారు. శ్రీ కమలేష్ ఆచార్యజీ మహంత్, ఎ ఆచార్య గంగోత్రి రామానుజ దాస్‌జీల సమక్షంలో 22న ఉదయం దేవాలయంలో గణేశ ఆరాధన, సూర్యనారాయణ ఆరాధన, శ్రీసుదామాచార్యచే సుందరకాండ పారాయణం, సాయంత్రం దీపోత్సవం, నందకిషోర్ బృందంచే భజన, సామూహిక హనుమాన్ చాలీసా పఠనం అనంతరం తీర్థ ప్రసాద వితరణ జరుగుతుందని ఆయన వివరించారు.

# క్యాలెండర్‌ను ఆవిష్కరించిన కెటిఆర్



కెపిహెచ్‌బి కాలనీ, జనవరి 13, ప్రభాతవార్త : తెలంగాణ భవన్‌లో పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న డిప్లొమా స్టూడెంట్ ఫెడరేషన్ (డిఎస్ఎఫ్) 2024 క్యాలెండర్‌ను తెలంగాణ ఐటి శాఖ మాజీ మంత్రి, సిరిసిల్ల ఎమ్మెల్యే కెటిఆర్ శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కెటిఆర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం సిరిసిల్లలో నాతో పాటుగా ముందు నడిచిన ఎస్ఆర్ఆర్ఎస్ పాలిటెక్నిక్ విద్యార్థులని, ఉద్యమ సమయాన్ని గుర్తు చేసుకున్నారు. సాంకేతిక విద్యార్థుల కోసం రాజన్న సిరిసిల్లలో జెఎన్‌టియుహెచ్ కళాశాలను తీసుకురావడం జరిగిందన్నారు. అదేవిధంగా డిఎస్ఎఫ్ స్థాపించిన నుండి ఇప్పటివరకు పాలిటెక్నిక్ విద్యార్థుల కోసం వారు నిర్వహిస్తున్న సంక్షేమ కార్యక్రమాలను అభినందించారు. పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తు కోసం వారి సమస్యల పరిష్కారం కోసం, సంక్షేమం కోసం పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిప్లొమా స్టూడెంట్ ఫెడరేషన్ యూనివర్సటీ ఇంచార్జ్ అభిషేక్, మహాత్మా గాంధీ యూనివర్సిటి ఇంచార్జ్ టకుమాళ్ళ ప్రదీప్, ఉస్మానియా యూనివర్సిటీ ఇంచార్జ్ మాసం శ్యామ్, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ ఇంచార్జ్ రేణిగుంట్ల సందీప్, డిఎస్ఎఫ్ మహిళ విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు చింతల అఖిల సోను తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి దేవాలయం వద్ద స్వచ్ఛ కార్యక్రమాలు చేపట్టాలి



**అయోధ్య అక్షింతలు పంపిణీ చేస్తున్న చింతల శ్రీనివాస్ ముదిరాజ్**

ముషీరాబాద్, జనవరి 13, ప్రభాతవార్త: ఈనెల 22న అయోధ్యలో శ్రీరామ విగ్రహ ప్రతిష్ఠ, ఆలయ ప్రారంభోత్సవ శుభసందర్భంగా ప్రతి దేవాలయం వద్ద ఈనెల 14 నుండి వారం రోజుల పాటు స్వచ్ఛ కార్యక్రమాలు చేపట్టాలని జైస్వాల్ గార్డెన్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు, కరసేవకుడు చింతల శ్రీనివాస ముదిరాజ్ సూచించారు. శనివారం జైస్వాల్ గార్డెన్ లోని శ్రీమైసమ్మ దేవాలయంలో అయధ్య రాముని పూజిత అక్షింతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, అయోధ్య రామాలయ ఫొటోలను, కరపత్రాలను, అక్షింతలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ ఈనెల 22న అయోధ్య శ్రీరామ మంది ప్రారంభోత్సవ కార్యక్రమాలను యావత్ ప్రజానీకం మాధ్యమాల ద్వారా వీక్షించాలని, ఆరోజును దీపావళి పండుగలాగా జరుపుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మైసమ్మ దేవాలయ కమిటీ అధ్యక్షులు ఎన్.రమేష్‌గౌడ్, ఛైర్మన్ ప్రసన్నాంజనేయులు, ఆలయ పూజారులు సత్యం పంతులు, గోపి పంతులు, కాలనీ వెల్ఫేర్ కమిటీ ఛైర్మన్ ఏ.రామాగౌడ్, ప్రధాన కార్యదర్శి బి.మధుసూదనాచారి, ఆలయ, వెల్ఫేర్ కమిటీ ప్రతినిధులు బి.వినోద్‌కుమార్, ఎం.అనిల్‌చారి, జి.సురేందర్, పి.శ్రీహరిచారి, కే.లక్ష్మీకాంత్‌గౌడ్, బి.విజయ్‌బాబు, పి.రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఉచితంగా గాలి పటాల పంపిణీ



**గాలిపటాలను పంపిణీ చేస్తున్న జంపన ప్రతాప్**

కంటోన్మెంట్, జనవరి 13 ప్రభాతవార్త: గాలిపటాలను ఎగురవేసే సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, దీంతో పండుగను సంతోషంగా జరుపుకోవచ్చని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపన ప్రతాప్ అన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించుకొని బోయిన్‌పల్లి లోని పలు ప్రాంతాలలో చిన్నారులకు ఉచితంగా గాలిపటాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైదాన ప్రాంతాల్లో మాత్రమే గాలిపటాలను ఎగురవేయాలని కోరారు. ఈ కార్యాక్రమంలో ప్రభుకుమార్ గౌడ్, ముకేశ్ యాదవ్, జాజుల క్రాంతి, పవన్, జాన్సన్ తదితరులు పాల్గొన్నారు.

# దేశ ప్రజలను ముందుకు నడిపించడంలో హిందీ భాషా ప్రముఖ పాత్ర

సైఫాబాద్, జనవరి 13 ప్రభాతవార్త:కులమతాలకు అతీతంగా దేశ ప్రజలను ఐక్యంగా ముందుకు నడిపించడంలో హిందీ భాష ప్రముఖ పాత్రను పోషిస్తుందని హిందీ ప్రచార సభ హైదరాబాద్ సంస్థ ప్రధాన కార్యదర్శి గైబువల్లి చెప్పారు. ప్రపంచ హిందీ భాష దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం హిందీ ప్రచార సభ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో ఆయన మాట్లాడారు. ప్రపంచంలో అత్యధికంగా మాట్లాడే వారి భాషలలో హిందీ భాష రెండో స్థానంలో ఉందన్నారు. ప్రపంచ వ్యాప్తంగా 600 విశ్వవిద్యాలయాల్లో హిందీ విభాగాలు ఏర్పడ్డాయని, అనేక దేశాలు పాఠశాలలో హిందీ భాషను ఆప్షనల్‌గా ఎంపిక చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వాలు కల్పించాయన్నారు. మిలింద్ ప్రకాశ్ సంస్థ అధినేత శతికాంత్ భారతి మాట్లాడుతూ చిన్ననాటి నుంచి హిందీ భాషకు ఉన్న గౌరవం, ప్రాముఖ్యత గురించి ప్రతి ఒక్కరూ పిల్లలకు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎపి హిందీ ప్రచార సభ సంయుక్త కార్యదర్శి హాజీవలి, సభ కార్యాలయం కార్యదర్శి కె.వెంకటేశ్వర్, రిజిస్ట్రార్ నామ్‌దేవ్ వాగ్మోడ్, శివలింగం, మాయ పాండే, భానుదాస్, నర్సింగ్, వినోదకుమార్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని మోడీ అయోధ్యలో ప్రాణ ప్రతిష్ట చేయడం రాజ్యాంగ వ్యతిరేకం

సైఫాబాద్, జనవరి 13 ప్రభాతవార్త: అయోధ్యలో రామజన్మ విగ్రహ ప్రతిష్టను ప్రధాని హోదాలో నరేంద్రమోదీ చేయడం రాజ్యాంగ వ్యతిరేకమని దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్ ఆరోపించారు. అన్ని మతాలతో కూడిన ఇండియా సమాజంలో ప్రభుత్వం సెక్యులర్ విధానం అనుసరించాలని, రాజ్యాంగం నిర్దేశించిన ఆదేశాల ప్రకారం ప్రభుత్వంను నడిపించే నేతలు నేర్చుకోవాలన్నారు. అయోధ్యలో రామజన్మ భూమి ట్రస్ట్ పాలక వర్గం ప్రాణ ప్రతిష్ట చేయవచ్చును కాని ప్రధాని హోదాలో నరేంద్రమోదీ చేయరాదని, ఇది సెక్యూలర్ రాజ్యాంగ నియమనిబంధనలకు విరుద్ధమని చెప్పారు. శనివారం పార్టీ జాతీయ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తక్షణమే నరేంద్రమోదీ దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలన్నారు. ఒక వేళ మోదీ ప్రాణ ప్రతిష్ట చేయాలనుకుంటే ప్రధాని పదవీకి రాజీనామా చేయాలని సెక్యూలర్ విధానాన్ని కొనసాగించాలని, ఏ మతం కార్యక్రమంలో అధికారికంగా పాల్గొన రాదని రాజ్యాంగం నిర్దేసిస్తున్నదని చెప్పారు.

# భక్తిశ్రద్ధలతో శ్రీగోదా రంగనాథుల కల్యాణ మహోత్సవం



ఎల్.బి.నగర్, జనవరి 13 ప్రభాతవార్త: కొత్తపేట డివిజన్ మారుతినగర్‌లోని శ్వేత గార్డెన్లో శనివారం శ్రీగోదారంగనాథుల కళ్యాణం మహోత్సవం శ్రీలక్ష్మీనారాయణ సేవా సమితి ధార్మిక, ఆధ్యాత్మిక, సామాజిక సేవా సంస్థ నిర్వాహకురాలు గురు మాతా దివ్యశ్రీ రమణచక్రవర్తుల ప్రత్యక్ష పర్యవేక్షణలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీగోదారంగనాదుల కళ్యాణ మహోత్సవంలో శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీనివాస వ్రతధర జీయర్‌స్వామి హాజరై ఆశీస్సులు అందించారు. శ్రీగోదారంగనాథల కళ్యాణ మహోత్సవంలో మాజీ ఎంపీ వేణుగోపాలచారి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ఆయనను సత్కరించారు. లేదా పండితుల మంత్రోచ్ఛరణ మధ్య శాస్త్ర యుక్తంగా నిర్వహించిన శ్రీగోదారంగనాథుల కళ్యాణ మహోత్సవాన్ని తిలకించడానికి భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి డైరెక్టర్ వెంకటరమణాచార్యులు, కొండల్‌రెడ్డి, గోపి, చంద్రశేఖరరావు, బండారు అశోక్, భాస్కర్, రాజేష్, పావని, శారద, గండి భాస్కర్, ఎం.వెంకటాచార్య, అనిత, మౌనిక, లావణ్య, నక్క రాంబాబు పాల్గొన్నారు.

**రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ విస్తృత ప్రచారం వల్లనే**

# తెలంగాణ ప్రజలు స్వేచ్ఛా గాలులు పీల్చుకుంటున్నారు

**ఆళ్ల రామకృష్ణ**




**భారత్ జోడో న్యాయ యాత్ర సమావేశంలో రాహుల్‌గాంధీతోపాటు ఆళ్ల రామకృష్ణ**

సైఫాబాద్, జనవరి 13 ప్రభాతవార్త:తెలంగాణ రాష్ట్రంలో జరిగిన ఎన్నికల సందర్భంగా ఎఐసిసి అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంకగాంధీ పలు మార్లు విస్తృతంగా ప్రచారం కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడం వల్లనే రాష్ట్ర ప్రజలు స్వేచ్ఛా గాలులు పీల్చుకుంటున్నారని నేషనల్ ఓబిసి హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షుడు ఆళ్ల రామకృష్ణ స్పష్టం చేశారు. సిఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో కొనసాగుతున్న పాలనకు ప్రజలు ఆనందంగా గడుపుతున్నారని, ఎన్నికల మ్యానిఫెస్టోలో రూపొందించిన ప్రకారం బిసిల హామీలను అమలు చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం న్యూఢిల్లీలో ఎఐసిసి, భారత్ జోడో అభియాన్‌ల సంయుక్త ఆధ్వర్యంలో రాహుల్‌గాంధీ నేతృత్వంలో జరిగిన న్యాయ యాత్ర సమావేశానికి రామకృష్ణ హాజరై మాట్లాడారు. కులగణన చేపట్టాలని, స్థానిక సంస్థల రిజర్వేషన్‌లు పెంచాలని, రాష్ట్రంలో అన్యాయంగా, అక్రమంగా తొలగించబడిన 26 కులాల తిరిగి బిసి జాబితాలో చేర్చాలని, ఇవే అంశాలు పార్లమెంట్ ఎన్నికల్లో చేర్చితే ఘన విజయం లభిస్తుందని ఆయన రాహుల్‌గాంధీకి విజ్ఞప్తి చేశారు. మ్యానిఫెస్టోలోని ప్రతి అంశాన్ని, ముఖ్యంగా బిసిల హామీలను తక్షణమే నేరవేర్చేందుకు చర్యలు తీసుకుంటామని, కులగణన చేపట్టే చర్యలు చేపడతామని రాహుల్ గాంధీ ఈ సందర్భంగా హామీ ఇచ్చారని రామకృష్ణ వివరించారు.

# కేంద్ర పథకాల అమలుకు ప్రత్యేక చొరవ తీసుకోవాలి: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



**వెంకటగిరిలో కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల అవగాహన కార్యక్రమం వికసిత్ భారత్ కార్యక్రమంలో పాల్గొన్న కేంద్ర మంత్రి ఆర్‌కె సింగ్, తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు కిషన్‌రెడ్డి**

యూసుఫ్‌గూడ, జనవరి 13, ప్రభాతవార్త : ప్రజా సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించేందుకు నాయకులు కార్యకర్తలు ప్రత్యేక చొరవ తీసుకోవాలని కేంద్ర మంత్రి ఆర్‌కె సింగ్(రాజ్‌కుమార్ సింగ్) అన్నారు. శనివారం యూసుఫ్‌గూడ డివిజన్‌లోని వెంకటగిరి చౌరస్తాలో ఏర్పాటు చేసిన కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాల అవగాహన కార్యక్రమం వికసిత్ భారత్ కార్యక్రమంలో కేంద్ర మంత్రి ఆర్‌కె సింగ్‌తో పాటు, తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు కిషన్‌రెడ్డి, హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు గౌతమ్ రావు, జాతీయ కార్యవర్గ సభ్యురాలు డాక్టర్ పద్మవీరపనేనిలు పాల్గొన్నారు. ఈసందర్భంగా దేశప్రధాని నరేంద్ర మోదీ కేంద్ర ప్రభుత్వ పథకాలను క్లుప్తంగా ప్రజలకు వివరించారు. బీజేపి పార్టీ కేంద్ర ప్రభుత్వం అన్ని వేళల ప్రజల పక్షాల నిలుస్తుందని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో జూబ్లీహిల్స్ అసెంబ్లీ బిజేపిసినియర్ నాయకులు కుంభాల గంగరాజు, బరిగెల జ్ఞానేశ్వర్, పులిరామ్, బడుగు సతీష్, చంద్రమోహన్, కృష్ణమూరినత, ప్రశాంత్, చంద్ర శేఖర్, కాట్‌రాజ్, బాలరాజు, అల్లం సంగీత, ఈశ్వర్, అనంతరలక్ష్మీ, రాజజేంద్ర గురప్ప, సుప్రియ, కృష్ణవేణి, హరిణి, క్రాంతి కుమారి, కవిత, భవాని, భాను తేజ, నాగరాజు పాల్గొన్నారు.

# తెలుగు సాహిత్య కళానిధి కె.వి.రాఘవాచార్య సాహిత్యపీఠం



**ప్రభుత్వ డిగ్రీ పీజి కళాశాలలోని కె.వి.రాఘవాచార్య స్మారక సాహిత్య పీఠం-తెలుగు సాహిత్య పరిశోధన కేంద్రంలో తాళపత్ర గ్రంథాలను పరిశీలిస్తున్న విద్యార్థులు**

నాంపల్లి, జనవరి 13 ప్రభాతవార్త : అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞాన పోటీ ప్రపంచంలో పిల్లలను తల్లిదండ్రుల తోపాటు ప్రభుత్వాలూ అన్యభాషలవైపు ప్రోత్సహిస్తున్న స్థితిలో మాతృభాషపై మమకారం, పట్టు కోల్పోతున్న నేటితరం దుస్థితికి భిన్నంగా నవయువ విద్యార్థులను తెలుగు సాహిత్యం దిశగా స్ఫూర్తిని ఉత్తేజాన్ని కలిగించి గత ఆరున్న రేళ్లకుపైగా తెలుగు సాహిత్య పరిమళాలను గుభాళింపజేస్తూ ఎంతోమంది విద్యార్థులను సాహిత్యం, పరిశోధనలవైపు ఆసక్తి పెంచి దేశప్రగతికి తోడ్పడడం, పరిశోధనకు సృజనాత్మకతను జోడించి వివిధస్థాయిల్లోని పోటీపరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు దోహదపడుతున్నది సిద్ధిపేట ప్రభుత్వ డిగ్రీ, పీజి కళాశాలలోని కె.వి.రాఘవాచార్య స్మారక సాహిత్య పీఠం. తన తండ్రి సంస్కృత అధ్యాపకుడుగా పనిచేసిన సిద్ధిపేట ప్రభుత్వ డిగ్రీ, పీజి కళాశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థి, ఆరోజుల్లో అక్కడ నుండే తెలంగాణ ఉద్యమంలో పాల్గొని నాయకుడు పరిగణింపబడిన ప్రముఖ విశ్రాంత ఐఏఎస్ అధికారి డా. కె.వి.రమణాచారి ఈ కళాశాలకు ఋణపడి ఉన్నానన్న అభిప్రాయంతో ఆయన తండ్రి జ్ఞాపకార్థం 2017 ఆగస్టులో తన సొంత డబ్బులతో కె.వి.రాఘవాచార్య స్మారక సాహిత్య పీఠం స్థాపించారు. ఇది యావత్ తెలంగాణ రాష్ట్రంలోనే సాహిత్య పరిశోధనల కోసం ఏర్పాటైన ఏకైక సాహిత్య పీఠం కలిగిన కళాశాలగా ప్రసిద్ధికెక్కడం గమనార్హం. ఈ పీఠంలో తాళపత్రాలు, ఆరాధన విద్యాసర్వస్వం, సింహాసనం ద్వాత్రుంశిక, తెలుగు సాహిత్య విమర్శ దర్శనం, రాజస్మయి రహస్యం తదితర వందకుపైగా అరుదైన సాహిత్య పుస్తకాలు, 2200 లకుపైగా పుస్తకాలతోపాటు అలనాటి తాళపత్రాలు అందుబాటులో ఉంటూ తెలుగులో పరిశోధనలు గావిస్తూ భవిష్యత్తు తరాలకు సాహిత్యాన్ని అందించడం ప్రశంసనీయం. ఇప్పటికే ఈ పరిశోధనా కేంద్రంలో తెలుగు సాహిత్యానికి సంబంధించి 8, ఒక చరిత్ర, మరొకటి జీవ సాంకేతిక శాస్త్రం చొప్పున పది పుస్తకాలను ఇంటర్నేషనల్ స్టాండర్డ్ బుక్‌నంబరుతో ప్రచురించారు.

# చెన్నారెడ్డికి బిజెపి నేతల నివాళులు

సికింద్రాబాద్, జనవరి 13 ప్రభాతవార్తః కేంద్ర మంత్రిగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు రెండు పర్యాయాలు ముఖ్యమంత్రిగా, పలు రాష్ట్రాలకు గవర్నర్‌గా పనిచేసిన స్వర్గీయ డాక్టర్ మర్రి చెన్నారెడ్డి 105వ జయంతిని పురస్కరించుకొని బీజేపీ నేత మర్రి శశిధర్ రెడ్డితో పాటు సికింద్రాబాద్ నేతలు పి. రవిప్రసాద్ గౌడ్, నగరపు శ్యామ్, కారుణ్య వెల్ఫేర్ అసోసియేషన్ నిర్వాహకురాలు తోబుల వీణా సరస్వతిలు

# రంగురంగుల ముగ్గులు

ముగ్గుల మధ్యలో గొబ్బెమ్మలను ఉంచుతూ ఎంతో ఆకర్షనీయంగా వాటిని తీర్చిదిద్దారు. ఈకార్యక్రమంలో డాక్టర్ నీలిమ శ్రీనివాస్ పాల్గొని ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులను అందజేశారు. అనంతరం పండుగ శుభాకాంక్షలను తెలిపారు.

# భక్తులకు మరిన్ని మెరుగైన సౌకర్యాలు కల్పిస్తాం



**ప్రసాదాల విక్రయాలను పరిశీలిస్తున్న చైర్మన్ రఘుమారెడ్డి**

సైదాబాద్, జనవరి 13 ప్రభాతవార్త: శ్రీ కర్మన్‌ఘాట్ ధ్యానాంజనేయ స్వామి దేవాలయంలో ప్రసాదాల విక్రయ సమయంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా చూడాలని దేవాలయ పాలక మండలి చైర్మన్ నల్ల రఘుమారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వాణాధికారి శ్రీనివాసశర్మ, ధర్మకర్తలు గోగిరెడ్డి అంజిరెడ్డి, మేక సురేందర్‌రెడ్డి, సాంబరాజు శైలజ, బీసుకుంట్ల సతీష్, చీర తిరుమలేష్, నారగోని శ్రీనివాస్ యాదవ్, మేకల యాదగిరి, గూడూరు మధుసూధన్‌రెడ్డి, బిల్లకంటి కిరణ్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లెలగూడ సుమిత్ర ఎన్‌క్లేవ్‌లో సంక్రాంతి ముగ్గుల పోటీలు



**బహుమతులను అందజేస్తున్న మేయర్ దుర్గ దీప్‌లాల్, కార్పొరేటర్ విజయలక్ష్మి రవీందర్‌రెడ్డిలు**

సరూర్‌నగర్, జనవరి 13 ప్రభాతవార్త: మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని 22వ డివిజన్ జిల్లెలగూడ సుమిత్ర ఎన్‌క్లేవ్‌లో శనివారం సంక్రాంతి రంగోలి పోటీలను నిర్వహించారు. స్థానిక మహిళా కార్పొరేటర్ మేకల విజయలక్ష్మి రవీందర్‌రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహించిన ఈ పోటీల్లో భారీ సంఖ్యలో మహిళలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్‌రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ మేకల రవీందర్‌రెడ్డి, పార్టీ అధ్యక్షుడు అర్కల కామేష్‌రెడ్డి, పోరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, టెంపుల్ మాజీ ధర్మకర్త సుర్వి లత శేఖర్‌గౌడ్, కాలనీ అధ్యక్షుడు శంకర్ నాయక్, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## విలువైన వస్తువులను బ్యాంక్‌లాకర్లలో డిపాజిట్ చేసుకోవాలి

బేగంబజార్, జనవరి 13 ప్రభాతవార్త: సంక్రాంతి పండుగకు తమ గ్రామాలకు వెళ్లే ప్రజలు తమ విలువైన వస్తువులను బ్యాంకు లాకర్లలో భద్రపర్చుకోవాలని, లేదా నమ్మకం ఉన్నవారికి అప్పగించి తమ గ్రామాలకు వెళ్లాలని అబిడ్స్ ఇన్‌స్పెక్టర్ టి.నర్సింహ్మారాజు తెలిపారు. స్టేషన్ పరిధిలోని చిరాగ్‌అలీలైన్, మహేష్‌నగర్, గన్‌ఫౌండ్రి, కట్టెలమండి తదితర బస్తీలు, కాలనీలకు చెందిన వారు సంక్రాంతి పండుగకు తమ సొంత గ్రామాలకు వెళ్లే ముందు విలువైన బంగారు అభరణాలు, డాక్యుమెంట్లు, నగదును బ్యాంక్‌లాకర్ల భద్రపర్చుకుంటే భద్రంగా ఉంటాయన్నారు. ముఖ్యంగా ఇంట్లో పూర్తిగా లైట్లు ఆర్పివేయకుండా, గదిలోలైట్ ఉంచాలని సూచించారు.

## రోగి సహాయకులకు అల్పహారం



బేగంబజార్, జనవరి 13 ప్రభాతవార్త: స్వచ్ఛంద సంస్థలు సేవా కార్యక్రమాలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలంగాణ భజరంగ్‌సేనా అధ్యక్షులు ఎన్.ఆర్. లక్ష్మన్‌రావు గుప్త అన్నారు. గురువారం అమావాస్యను పురస్కరించుకుని సుల్తాన్‌బజార్ ప్రసూతి ఆసుపత్రిలోని రోగి సహాయకులకు ఆల్పహారాన్ని అందచేశారు. ఈకార్యక్రమంలో మహిళా సేనా అద్యక్షురాలు రంజనీ శ్రీరామోజ్, సేనా ప్రతినిధులు మొగులాగిద్ది మనోజ్, కాజల్ ఖుష్వాత్, సునీల్‌అగర్వాల్, రాఘవ, ఎర్రం శ్రీనివాస్‌రావు, నరేష్, మధుచౌదరి, రితేష్‌లడ్డా, అశిమిత్‌అగర్వాల్ పాల్గొన్నారు.

## వార్షికోత్సవ వేడుకల్లో ఆటపాటలతో ఉర్రూతలూగించిన చిన్నారులు



నాంపల్లి, జనవరి 13 ప్రభాతవార్త : నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్‌లోని తెలుగు లలితకళాతోరణంలో అంగరంగ వైభవంగా జరిగిన అబిడ్స్ స్లేట్ ద స్కూల్ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న వందలాదిమంది చిన్నారి విద్యార్థులు సుమారు 5గంటలపాటు 42 వివిధ అంశాలు, స్కిట్స్ తదితర ఆటపాటలతో అద్భుత ప్రదర్శనలు కన్నులపండువగా కావించి విచ్చేసిన తల్లిదండ్రులను, తోటి విద్యార్థులు, టీచర్లను అబ్బురపరుస్తూ ఉర్రూతలూగించారు.

## ఎస్‌టియు ఉపాధ్యాయ క్యాలెండర్ ఆవిష్కరణ



ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ ఎస్‌టియు రాజేంద్రనగర్ మండలం శాఖ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

మైలార్‌దేవ్‌పల్లి, జనవరి 13 ప్రభాతవార్త: రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ శనివారం ఎస్‌టియు రాజేంద్రనగర్ మండలం శాఖ నూతన సంవత్సరం ఉపాధ్యాయ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా టిఆర్ఎస్ సీనియర్ నాయకులు పడమటి శ్రీధర్ రెడ్డి, ఎస్‌టియు రాజేంద్రనగర్ మండలం శాఖ అధ్యక్షులు ఎస్.బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి పి.వెంకటయ్య, ప్రధానోపాధ్యాయులు కిషన్, ఉపాధ్యాయులు నరసింహచారి, ఎం.రమాదేవి, ఎం.మాధవితో పాటు పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పాతబస్తీలో జోరుగా పతంగుల విక్రయాలు



చార్మినార్, జనవరి 13 ప్రభాతవార్త : సంక్రాంతి సందర్భంగా చార్మినార్ సమీపంలోని గుల్జారాహౌస్, కాలీకమాన్ ప్రాంతాలలో జోరుగా పతంగుల అమ్మకాలు జరుగుతున్నాయి. సంక్రాంతి పండుగ మరో రెండు రోజులు ఉండటంతో జంట నగరాలతో పాటు తెలంగాణ రాష్ట్రంలోని పలు ప్రాంతాలు నుంచి యువకులు ఇక్కడకు వచ్చి తమకు నచ్చిన పలు రకాల గాలి పటాలను ఖరీదు చేస్తున్నారు. దీంతో గుల్జారాహౌస్, కాలీ కమాన్ ప్రాంతాలలో ఏర్పాటు చేసిన పతంగుల షాపులు కొనుగోలు దారులతో రద్దీగా ఉంటున్నాయి.

## విద్యుత్ తీగలున్న ప్రాంతాలలో గాలిపటాలు ఎగురు వేయవద్దు

**చార్మినార్ డిఇ లింగయ్య గౌడ్**

చార్మినార్, జనవరి 13 ప్రభాతవార్త : విద్యుత్ తీగలు ఉన్న ప్రాంతాలలో గాలి పటాలను ఎగురు వేయవద్దని టిఎస్‌పిడిసిఎల్ చార్మినార్ డిఇ లింగయ్య గౌడ్ తెలిపారు. సంక్రాంతి పండుగ సందర్భంగా ప్రజలు గాలి పటాలు ఎగురు వేసే సమయంలో విద్యుత్ తీగలు, ట్రాన్స్‌ఫార్మర్లు, సెల్ టవర్లు కు దూరంగా గాలి పటాలు ఎగురు వేయాలని కోరారు. దారం విద్యుత్ లైన్లకు చిక్కుకుని విద్యుద్ఘాతాలు జరిగే అవకాశం ఉందని, అదే విధంగా విద్యుత్ వైర్లకు గాలి పటాలు చిక్కుకుంటే స్తంభాలు మీదకు ఎక్కి తీసే ప్రయత్నం వద్దని ఆయన తెలిపారు. గాలి పటాలు ఎగురు వేసే సమయంలో తల్లి దండ్రులు పిల్లలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని డిఇ లింగయ్య గౌడ్ కోరారు.

## దళిత క్రైస్తవ దండోరా రాష్ట్ర కోఆర్డీ నేటర్‌గా కాశీ సతీష్

**దక్షిణాది రాష్ట్రాల కోఆర్డీనేటర్‌గా రఘు ముద్రి పీటర్ నియామకం**



నియామకపు పత్రాలను అందజేస్తున్న ప్రొ.గాలివినోద్‌కుమార్

తార్నాక, జనవరి 13 ప్రభాతవార్త: దళిత క్రైస్తవ దండోరా తెలంగాణ రాష్ట్ర కో..ఆర్డీనేటర్‌గా కాశీ సతీష్ కుమార్ మాదిగ అదే విదంగా దక్షిణాది రాష్ట్రాల కోఆర్డీనేటర్‌గా రఘు ముద్రి పీటర్ నియమితులయ్యారు. ఈ మేరకు వారికి నియామకపు పత్రాలను శనివారం ఉస్మానియా యూనివర్సీటీ ఆర్ట్స్ కాలేజ్ వద్ద జాతీయ కోఆర్డీనేటర్ ప్రొ.గాలివినోద్‌కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా ప్రొ.గాలి వినోద్‌కుమార్ మాట్లాడుతూ రాజ్యాంగం పౌరులందరికి అధికరణ 25,26 ప్రకారం మత స్వేచ్ఛ సమానంగా కల్పించినా తళితులకు మాత్రం రాష్ట్రపతి ఆర్డర్ 1950 పేరా 3 ప్రకారం హిందు మతం నుంచి క్రైస్తవ మతం లేదా ఇస్లాంలోకి మారితే 15 శాతం రిజర్వేషన్లు రద్దు అవ్వడం రాజ్యాంగ వివక్షే అన్నారు. అందుకోసం దానిని వెంటనే తొలగించి దళిత క్రైస్తవులకు ఒసీ, బీసీ, ఎస్టీ క్రైస్తవులకు ఇచ్చినట్లు దళిత క్రైస్తవులకు 15 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. ఇదే అంశంపై వరంగల్‌లో ఫిబ్రవరి లేదా మార్చిలో భారీ భహిరంగ సభను నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

## అయోధ్య రాముడి అక్షింతలు ఇంటింటికి అందజేయడం మంచి పరిణామం: కార్పొరేటర్



అయోధ్యరాముడి అంక్షితలను దీపంతో స్వాగతం పలుకుతున్న కార్పొరేటర్ శాంతి సాయిజన్ శేఖర్

నాచారం, జనవరి 13 ప్రభాతవార్త: అయోధ్య రాముడి అక్షితలను శనివారం నాచారంలోని ఆయా ప్రాంతాల్లో ఇంటింటికి ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలు పంపిణీ చేశారు. అందులోభాగంగా స్థానిక కార్పొరేటర్ శాంతి సాయిజన్ నివాసంలో ఆమె కుటుంబానికి రాముడి అక్షింతలను అందజేశారు. దీంతో ఆమె అక్షితలను దీపం వెలిగించి స్వాగతం పలికారు. ఎంతో పవిత్రమై అయోధ్య రాముడి అక్షితలు తమ ఇంటికి రావడం ఎంతో సంతోషాన్ని కల్గిస్తుందన్నారు. ఈ సందర్భంగా ఆమె ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలకు కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో నాయకులు సాయిజన్ శేఖర్, కట్టబుచ్చన్నగౌడ్, నవీన్, రాగరాజు, దాసరి కర్ణ, గోపి, భాస్కర్ తధితరులు పాల్గొన్నారు.

## భద్రత పరిరక్షణలో పోలీసులకు సహకరించాలి



సనత్‌నగర్ నూతన సిఐగా బాధ్యతలు చేపట్టిన పురేందర్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసిన ఎర్రగడ్డ శాంతి సంఘం నాయకులు

యూసుఫ్‌గూడ, జనవరి 13, ప్రభాతవార్త : ప్రతి పౌరుడు బాధ్యతగా శాంతి భద్రత పరిరక్షణలో పోలీసులకు సహకరించినపుడే మరింత బాధ్యతగా ఉండటం జరుగుతుందని ఎర్రగడ్డ శాంతి సంఘం అద్యక్షులు గంటా మల్లేష్ అన్నారు. నూతనంగా సనత్‌నగర్ సిఐగా బాధ్యతలు చేపట్టిన పురేందర్‌రెడ్డిని గంటా మల్లేష్ ఆధ్వర్యంలో శాంతి సంఘం తరపున ఆయనను మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు. ఈకార్యక్రమంలో శాంతి సంఘం సలహాదారులు కె.బాల్‌రెడ్డి, సంఘం చైర్మన్ నారాయణ స్వామి, వైస్‌చైర్మన్ డి.సంజీవ, ఎమ్‌డి అజర్, ఉపాధ్యక్షులు నర్సింగ్‌రావు, ఎమ్ మహేందర్, డాక్టర్ రవి, ఖలీల్ భాయ్, ధరమ్ సింగ్, రఘు, అహ్మద్ గంటా శ్రీనువాస్ తదితరులు పాల్గొన్నారు.



ఉప్పల్ మినీ శిల్పారామంలో సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తున్న కళాకారులు


**BEFORE THE HON'BLE DEBTS RECOVERY TRIBUNAL-2, 1st Floor, Triveni Complex, Abids, AT: HYDERABAD**

**O.A.NO. 425 OF 2023**

Between:
Bank of India,
Gachibowli Branch, H No. 1-585/A,
Gachibowli, Serilingampally Mandal & Municipality, Ranga Reddy District,
Telangana State. Rep.by its constituted attorney ....Applicant
AND
Sri.Gurupal Reddy Devireddy and another .....Defendants

To
**1.Sri.Gurupal Reddy Devireddy**
S/o Sri Devireddy Shankar Reddy,
Aged about 55 years, R/o 111/1/B/168,
Kondapur, Near Raghavendra Colony,
Serilingampally, Hyderabad-500 082.
**2. Sri Sanjeeva Reddy Goli,**
S/o Sri.Ranga Reddy Goli, Aged about 42 years, R/o 1-40, Seriappareddy Pally,
Mahaboobnahar-509360, Telangana.
**Whereas, OA No.425/2023 was listed before the Registrar on 29-12-2023.**
**Whereas, this Hon'ble Tribunal is pleased to issue summons/notice on the said Application under section 19(4) of the Act, (OA) filed against you for recovery of debts of Rs.22,26,469.15 ps., (Application along with copies of documents etc., annexed).**
In accordance with sub-section (4) of section 19 of the Act, you, the defendants are directed as under:-
(i)to show cause within thirty days of the service of summons as to why relief prayed for should not be granted;
(ii)to disclose particulars of properties or assets other than properties and assets specified by the applicant under serial number 3A of the original application;
(iii)you are restrained from dealing with or disposing of secured assets or such other assets and properties disclosed under serial number 3A of the original application, pending hearing and disposal of the application for attachment of properties;
(iv)you shall not transfer by way of sale, lease or otherwise, except in the ordinary course of his business any of the assets over which security interest is created and / or other assets and properties specified or disclosed under serial number 3A of the original application without the prior approval of the Tribunal.
(v)You shall be liable to account for the sale proceeds realized by sale of secured assets or other assets and properties in the ordinary course of business and deposit such sale proceeds in the account maintained with the bank or financial institutions holding security interest over such assets.
You are also directed to file the written statement with a copy thereof furnished to the applicant and to appear before the Registrar on **16-02-2024 at 10.30A.M.**, failing which the application shall be heard and decided in your absence.
Given under my hand and seal of the Tribunal on this 12th day of January, 2024

**(BY ORDER OF THE TRIBUNAL)**
**REGISTRAR**
**DEBTS RECOVERY TRIBUNAL-II,**
**1st FLOOR, TRIVENI COMPLEX**
**ABIDS, HYDERABAD.**


## గాంధీనగర్ డివిజన్ సమగ్రాభివృద్ధికి చర్యలు: కార్పొరేటర్ పావనీ వినయకుమార్



పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ పావనీ వినయకుమార్

చిక్కడపల్లి, జనవరి 13 ప్రభాతవార్త: గాంధీనగర్ డివిజన్‌లోని ఆంధ్రాకేఫ్ చౌరస్తా, సురభీపార్కు వద్ద నూతన బోర్ నిర్మాణపనులను స్థానిక కార్పొరేటర్ ఎ.పావనీ వినయకుమార్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా బోరు పనులతో పాటు పార్కు అభివృద్ధి పనులను కూడా త్వరలో ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. సురభి పార్కుతో పాటు డివిజన్‌లో మరికొన్ని పెండింగ్‌లో ఉన్న పార్కులు, ఇతర అభివృద్ధి పనులను త్వరలో పూర్తి చేసేందుకు అవసరమైన చర్యలు చేపడుతామని, పెండింగ్‌లో ఉన్న నూతన బోరు నిర్మాణ పనులను కూడా ప్రారంభించినందుకు అపార్ట్‌మెంట్‌వాసులు, స్థానికులు కార్పొరేటరకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో బిజెవైఎం పూర్వ జిల్లా అధ్యక్షుడు ఎ.వినయ కుమార్, బిజెపి నేతలు శ్రీకాంత్, సత్తిరెడ్డి, ఆకుల సురేందర్, నర్సింహా, సాయికుమార్, స్థానికులు రాజశ్రీ, రవి, కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.


**వార్త CLASSIFIEDS**

**CHANGE OF NAME**

★ నా పేరు మోయిన్ తండ్రి కీ.శే. అహ్మద్ సాహెబ్, ఇ.నెం.9-11-2/1/155, సదత్‌నగర్, మోతిదర్వాజ, గోల్కొండ కోట, హైదరాబాద్- 500008, అయితే నేను 'మొహమ్మద్ మోయిన్'గా పేరు మార్చుకుంటున్నాను.

★ నేను 'మంతం రాజు' తండ్రి అనంతయ్య, ఇ.నెం.2-33, బుల్కాపురం, శంకర్‌పల్లి, రంగారెడ్డి జిల్లా, నేను 'మంతం రాజు' నుండి 'పంతం రాజు'గా పేరు మార్చుకుంటున్నాను.

**BUSINESS**

★ **Menschforce Society USA** requires H1B Hiring Partners. Students for India - Canada College. WA +15877749011 Sogi@sonicorn.com

**(Ro.No.44858)**

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.


## రసవత్తరంగా బండ్లగూడ కార్పొరేషన్

**కార్పొరేటర్ల తీరుపై గుర్రుగా ఉన్న ఎమ్మెల్యే :**

బండ్లగూడ కార్పొరేషన్ కార్పొరేటర్ల వ్యవహార శైలిపై రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ గుర్రగా ఉన్నారు. ఏ విషయమైనా నా దృష్టికి, పార్టీ దృష్టికి తీసుకు రాకుండా ఏకపక్షంగా కార్పొరేటర్లు అవిశ్వాసంను పెట్టడం పట్ల ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పార్టీ నియమ నిబంధనలు ఉల్లంఘించడం సరి కాదని, ఇప్పటికైనా తాము చేసిన పొరపాటును సరిదిద్దుకునే అవకాశం ఉందని, వెంటనే కార్పొరేటర్లు వెనక్కి వచ్చి అవిశ్వాసంను ఉపసంహరించుకోవాలని ఎమ్మెల్యే సూచిస్తున్నారు. పార్టీ ఆదేశానుసారంగా నడుచుకుంటే భవిష్యత్తులో మరింత గుర్తింపునిచ్చే అవకాశాలు లభిస్తాయని, కేవలం ఆరు నెలల కాలానికే పార్టీని ధిక్కరించి రాజకీయ అంధకారంను ఎదుర్కోవద్దని ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ హెచ్చరించారు.

**గుర్తింపు కోసం ఇంకెన్నాళ్లు వేచి ఉండాలి: లతా ప్రేమ్‌గౌడ్**

గత రెండు దశాబ్దాలుగా రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌కు నమ్మిన బంటుగా, ప్రధాన అనుచరుడిగా ఉంటూ, ప్రతీ అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యే గెలుపు కోసం రేయింబవల్లూ కష్టపడ్డ మాకు సరైన గుర్తింపు రావడం లేదని కార్పొరేటర్ మద్దెల లతా ప్రేమ్‌గౌడ్ పేర్కొంటున్నారు. గతంలో ఎంపిపిగా, మార్కెట్ కమిటీ చైర్మన్‌గా, మేయర్‌గా ఎంపిక చేసే అవకాశం వచ్చినా నాకు అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. ఓ గ్రామానికి సర్పంచ్‌గా ఉన్న మమ్ములను ఎంపిటిసిగా, వార్డు కార్పొరేటర్‌గా మార్చి రాజకీయంగా డిమోషన్ చేశారని వాపోయారు. న్యాయంగా నాకే ఈ మేయర్ పీఠం దక్కాలని, కానీ కొన్ని అనివార్య కారణాల వల్ల కోల్పోయానని, ఇప్పుడు చట్ట ప్రకారం కలిసి వచ్చిన అవకాశంను జారవిడుకోదల్చుకోలేదన్నారు. ఎవరెన్ని ఒత్తిడిలు చేసినా, భయపెట్టినా వెనక్కి తగ్గేది లేదని, బల నిరూపణలో అవిశ్వాసంను నెగ్గించుకొని మేయర్ పీఠంను దక్కించుకొని తీరుతామని లతా ప్రేమ్‌గౌడ్ ధీమా వ్యక్తం చేశారు.

## నగర సాయుధ బలగాలే హైదరాబాద్ సిటీ పోలీస్ బలం : సిపి శ్రీనివాస్ రెడ్డి



సిఎఆర్ హెడ్ క్వార్టర్స్‌లో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి

చార్మినార్, జనవరి 13 ప్రభాతవార్త : రాజధాని నగర రక్షణలో హైదరాబాద్ నగర సాయుధ బలగాల పాత్ర చాలా ముఖ్యమైనదని నగర పోలీస్ కమిషనర్ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి అన్నారు. పాతనగరం పెట్లాబుర్జు సిఎఆర్ హెడ్ క్వార్టర్స్‌లోని మైదానంలో శనివారం వివిధ భాగాలకు చెందిన పోలీస్ బలగాలతో సెరిమోనియల్ ఫరేడ్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన పోలీస్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి ఫరేడ్‌ను తనిఖీ చేసి ప్రశంచారు. అనంతరం ఆయన మాట్లాడుతూ 1932లో అఫ్గాన్ సిటీ పోలీస్ సాయుధ వ్యవస్థగా ప్రారంభించిన నగర సాయుధ దళాల వ్యవస్థ నేడు ఎంతో రూపాంతరం చెంది నగరంలో ఎంతో శక్తి వంతమైన పోలీస్ ఫోర్సుగా మారిందని తెలిపారు. విఐపి సెక్యూరిటీ, ముఖ్యమంత్రి, గవర్నర్ రక్షణ వ్యవస్థ, ఎమ్మెల్యేలు, ఎంపిలు, ఐఎఎస్, ఐపిఎస్ అధికారుల పిసిఓఎస్, క్యూఆర్‌టి, సిఆర్ఎఫ్, సిఎస్‌జి, డాగ్ స్క్వాడ్, బాంబు స్క్వాడ్, శిక్షణ కేంద్రాలు, హెచ్ జిఓఎస్‌లు పటిష్టంగా విధులు నిర్వహిస్తున్నారని ఆయన ప్రశంసిం చారు. వారు నిరంతరం కొత్త సాంకేతికను ఉపయోగించుకుని, శారీరక సామర్ధ్యాన్ని పెంచుకుని రాజధాని నగరానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన కోరారు. భద్రతలో ఎలాంటి ఆలసత్వం లేకుండ విధులు నిర్వహించాలని, పండుగలు సందరాభలలో ప్రజల భద్రత దృష్ట్యా తనిఖీలు జరపాలని, వెల్ఫేర్ విషయంలో మహిళా పోలీసులకు కావలసిన వసతులు కల్పించాలని కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిఎఆర్ హెడ్ క్వార్టర్స్ జాయింట్ సిపి వి.సత్యనారాయణ, డిసిపి అడ్మిన్ బాపురావు, డిసిపి సిఎస్ డబ్ల్యూ అలెక్స్, అడిషనల్ డిసిపిలు ఎం.మాణిక్ రాజ్, లక్ష్మీ నారాయణ, భాస్కర్, కృష్ణరెడ్డి, వినోద్ కుమార్, విజయ్ కుమార్, ఎం.వెంకటరావు, ఏసిపిలు సి.హెచ్, వై.శ్రీనివాస్ కుమార్, విక్రమ్ దేవ్, వై.మట్టయ్య. టి.నరేందర్‌రావు, బి.యాకుబ్‌రెడ్డి, కె.వి.ఆర్.సత్యనారాయణ, జి.శ్రీను, పి.భాస్కర్, ఉదయ్ కృష్ణ, ప్రసన్న లక్ష్మీ, బి.మురళితో పాటు పలువురు పాల్గొన్నారు.

## అద్భుతంగా సాగిన దేశభక్తి, సంక్రాంతి పండుగ నృత్యాలు



జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించిన దృశ్యం

చిక్కడపల్లి, జనవరి 13 ప్రభాతవార్త: దేశభక్తి, సంక్రాంతి పండుగ నృత్యాలతో విద్యార్థినీ విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో అంబర్‌పేట గోల్నాక జైస్వాల్ గార్డెన్‌లోని లిటిల్‌ఫ్లవర్ స్కూల్ వార్షికోత్సవ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథులుగా స్కూల్ కరస్పాండెంట్ ఉపేందర్, ప్రిన్సిపాల్ కృష్ణవేణిలు పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులు చదువుతో పాటు అన్నిరంగాల్లో రాణించాల్సిన అవసరం ఉందన్నారు. ముఖ్యంగా ఆయా రంగాలలో రాణించాలంటే తల్లిదండ్రుల ప్రోత్సాహం ఎంతో అవసరమన్నారు. పాఠశాల వార్షికోత్సవం సందర్భంగా వివిధ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందించారు. కార్యక్రమంలో వాసుదేవశర్మ తదితరులు పాల్గొన్నారు.



మల్లాపూర్ బ్యాంక్ కాలనీలో ముగ్గుల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులను అందజేస్తున్న అధ్యక్షులు వెంకటేశ్వర్‌రావు

## కన్నుల పండువగా సంక్రాంతి ముగ్గుల పోటీలు

నాచారం, జనవరి 13 ప్రభాతవార్త: మల్లాపూర్ డివిజన్ పరిధిలోని బ్యాంక్ కాలనీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆద్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని శనివారం కాలనీలో నిర్వహించిన ముగ్గుల పోటీలు విశేషంగా ఆకట్టున్నాయి. పలువురు మహిళలు ఎంతో ఉత్సాహంగా పోటీల్లో పాల్గొని తమ కళాత్మక ప్రతిభను చాటారు. సూర్ణం రాజేష్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.


**N.R.R. PURAM GOVT. CLASS IV EMPLOYEES DRIVERS AND OTHER LOW PAID EMPLOYEES CO-OPERATIVE HOUSING SOCIETY LTD. BORABANDA, (TAB-137) HYDERABAD**
(Office: # H.No.282 E, NRR. Puram, Site-I, Borabanda, Hyderabad 500018)

**NOTICE**

**Dated: 10th JANUARY 2024**

All the Members of the NRR Puram Co-Operative Housing Society Hyderabad registered No Tab - 137 hereby informed that list of eligible voters of the Society is placed on the Notice Board of this Society.

The Members are hereby requested to submit their claims/objections if any to the undersigned within (07) days i.e., notice published date. Otherwise it will be construed that you have No-Objections in the Matter and voter list will be finalized for conduct of elections to the Society.

**Sd/- PIC/CHAIRPERSON**

To,
All the members through the Notice Board of the Society,
Copy to the Deputy Registrar of Coop. Societies,
Golconda Division Hyderabad.

**IN THE COURT OF THE VII JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT: AT HYDERABAD**
**O.S.No. 2102 of 2020**

Between:
**Canara Bank,**
Nallakunta Branch
Vertex Building, Opp: Shankar Mutt Temple, Hyderabad-500 044 **...Plaintiff**
AND
**Smt. B. Prasanthi ...Defendant**
To,
**Smt. B. Prasanthi** D/o Sri S.S.S. Bherukupalli, Flat No.102, Laxmi Apartment, Shalivahana Nagar Colony, Srinagar Colony, Hyderabad-500 003
and
B-494, Phase-II, Vanasthalipuram, Hyderabad-500 070
and
H.No.7-111, 1st Floor, Road No.3, Madhurapuri Colony, Dilsukh nagar, Hyderabad-500 060

Please take notice that the above case is filed by the Plaintiff bank for recovery of **Rs.74,774.10 ps.**, with interest and costs and the case is posted to **06.02.2024** for your appearance. If you fail to appear in the above said court on the above said day at 10.30 A.M, in person or through Advocate, the case will be decided in your absence as per law.

"BY ORDER OF THE COURT"
**Sd/- A.V.S.S. PRASAD**
**Advocate**
Flat No.103, 1st Floor, Jagannath Residency, St.No.6, Vidyanagar, Hyd-500 044. **Cell: 98490 38467.**

**IN THE COURT OF THE VII JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT: AT HYDERABAD**
**O.S.No. 918 of 2020**

Between:
**Canara Bank,**
Ameerpet Branch
Hyderabad **...Plaintiff**
AND
**M/s. Sri Gracee Tailors and another ...Defendants**
To,
**1) M/s. SRI GRACEE TAILORS, (D.1)**
Rep.by its proprietor: Sri Modugu Prasad S/o Sri Mohan Raj, #6-3-788/32, 35, G-8, Vamsee Estate, Ameerpet, Hyderabad-500 016.
**2) Sri Modugu Prasad S/o Sri Mohan Raj, (D.2)**
a/a 40 yrs, Occ: Business, R/o 4-6-36/38, Ground Floor, North Facing Mulgi No.2, Panbazar, Secunderabad.

Please take notice that the above case is filed by the Plaintiff bank for recovery of **Rs.7,07,505.67 ps.**, with interest and costs and the case is posted to **02.02.2024** for your appearance. If you fail to appear in the above said court on the above said day at 10.30 A.M, in person or through Advocate, the case will be decided in your absence as per law.

"BY ORDER OF THE COURT"
**Sd/- A.V.S.S. PRASAD**
**Advocate**
Flat No.103, 1st Floor, Jagannath Residency, St.No.6, Vidyanagar, Hyd-500 044. **Cell: 98490 38467.**

**IN THE COURT OF THE HON'BLE VI ADDL. DISTRICT JUDGE: RANGA REDDY DISTRICT: AT: KUKATPALLY**
**O.S.No.1058 OF 2007**

Between:
**Smt P.Srikantha and another ...Plaintiffs**
And
**Ch.Srikanth and others ...Defendants**
To
**Defendant No.12.** K.Srirama Murthy, S/o K.Suryanarayana Murthy, Aged about 52 years, Occ: Agrl, R/o 10-2-318/E, Indira nagar, Vijayanagar Colony, Hyderabad.
**Defendant No.16.** Kailashpathi Narayan Singh, S/o Nandlal Singh, Aged about 61 years, Occ: Retd. Employee, R/o.3-6-361/26/2, Himayathnagar, Hyderabad.
**Defendant No.22.** T.Ram Mohan, S/o late T.V.Venkat Rao, Aged about 41 years, Occ: Financial Accountant in NAURU Central Pacific Australia, presently at C/o Smt. T. Padmavathi, Plot No.205, Telecom Nagar, Gachibowli, Hyderabad.
**Defendant No.28.** Smt.Rapaka Padmaja, W/o Rapaka Suresh Babu, Aged about 42 years, Occ:Housewife, R/o Flat No.4, Kashyap Apartments, Somajiguda, Hyderabad.
**Defendant No.29.** T.Gyaneshwar, S/o T.Ramaiah, aged 46 years, Occ: Govt. Service, R/o H.No. 5-3-40, Gowliguda, Hyderabad.
**Defendant No.30.** Epari Rameshwar Rao, S/o Surya prakash Rao, Aged 50 years, Occ: Service, R/o11-2-1132, Nampally, Hyderabad.
**Defendant No.31.** Bomma Radha Reddy, W/o Ramakrishna Reddy, Aged 39 years, Occ: House wife, R/o Qr.No.B-219, AGs Staff Quarters, AGs colony, Hyderabad.
**Defendant No.35.** Kolla Purna Chandra Rao, S/o K. Satyana rayana, Aged about 38 years, Occ: Chartered Accountant, R/o Flat No.503, Plot No.162, Marris Project-A, Motinagar, Hyderabad - 18.
**Defendant No.40.** G.Murali Krishna, S/o G.Korraiah, aged 50 years, Occ: Employee, R/o Flat No. D-48, Gachibowli Village, Serilingampally Mandal, R.R.District.
**Defendant No.44.** Smt Veeramachaneni Rajitha, W/o V.Rajesh Babu, Aged about 32 years, Occ:Housewife, R/o Plot No.219, Telecomnagar, Gachibowli Village, Serilingampally Mandal, R.R.District.
**Defendant No.52.** Major Jagadish, S/o Rudrappa, aged 52 years, R/o 21-4-39-7, Charmahal, Hyderabad.
**Defendant No.55.** G.Jaya Kumar, S/o late G.Suryanarayana, Aged 58 years, Occ:Senior Auditor, R/o C/o Sri S.Pandurangam, 10-2-551, Humayun nagar, Mehdipatnam, Hyderabad.
**Defendant No.56.** Smt.N.Pranathi Reddy, W/o N.Anantha Reddy, aged 43 years, Occ: Teacher, R/o 16-2-147/4/3, Akbar Bagh, Malakpet, Hyderabad-36.
**Defendant No.65.** Smt. C. Eedamma, W/o C.Yella Swamy, aged 42 years, Occ: House wife, R/o Telecom Nagar, Gachibowli, Serilingampally Mandal, R.R.District.
**Defendant No.66.** Smt.Jaya Bai, W/o Sri Mothilal Singh, aged 40 years, Occ: House wife, R/o 1-28, Nanakramguda Village, Serilingam pally Mandal, R.R.District.
Please take notice that, the above case is filed by the Plaintiffsagainst defendants for Partition and Separate Possession in respect of the lands in Sy.No's.69 & 70 to an extent of Ac.9.09 Gtsof Gachibowli Village, Serilingampally Mandal, R.R. District, and for cancellation of sale deeds bearing Document No's. 25170/2006 Dt.12/12/2006, 11734/1990 Dt.13/08/1990, 6049/1994 Dt.10/09/1999, 7031/2001 Dt.13/09/2001, 5726/1989, Dt.10/05/1989, 1616/1989 Dt.10/02/1989, 1617/1989 Dt.10/02/1989, 6019/1999 Dt.16/09/1999, 9750/1995 Dt.19/10/1995, 16252/2005 Dt.26/10/2005, 8816/1988 Dt.02/12/1988, 2756/1990 Dt.07/04/1990, 4401/1990 Dt.07/03/1990, 11227/2002 Dt.20/12/2002 and 5864/2002 Dt. 17/07/2002 and not binding on the plaintiffs which are subject land of above mentioned Sy.No's.69 & 70 of Gachibowli Village, Serilingampally Mandal and the same is posted to **30-01-2024** for appearance of Defendants No's. 12, 16, 22, 28, 29, 30, 31, 35, 40, 44, 52, 55, 56, 65, & 66 i.e as mentioned above persons, and those are directed to appear by personal or through their advocates On **30/01/2024 at 10.30 a.m.** before the Hon'ble VIth ADDITIONAL DISTRICT JUDGE, R.R.District at Kukatpally, otherwise the matter will be decided on merits.

(By the Order of the Court)
**K. Naga Prasad,**
**Advocate & Associates,**
O/o: Plot No.7 N/P,
H.No.11-11-189, Road No.2,
Sowbagyapuram Colony,
Kothapet, Hyderabad-500102.



బ్రహ్మకుమారీస్ నూతన క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

## బ్రహ్మకుమారీస్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

**చేవెళ్ల, జనవరి 13 ప్రభాతవార్త :** చేవెళ్ల మండల కేంద్రంలో బ్రహ్మ కుమారీస్ నూతన క్యాలెండర్‌ను కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జి పామెన భీంభరత్ సతీమణి జ్యోతి భీంభరత్, చేవెళ్ల సర్పంచ్ శైలజా ఆగిరెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారీస్ చేవెళ్ల మండల ఇంచార్జి బాల్ రెడ్డి,మహిళా కాంగ్రెస్ నాయకురాలు సమతావెంకట్‌రెడ్డి, పార్టీ నాయకురాలు సరిత తదితరులు పాల్గొన్నారు.

## చైనా మాంజా దారాలను విక్రయిస్తే చర్యలు



దుకాణాల్లో తనిఖీ చేస్తున్న పోలీసులు

**చేవెళ్ల,జనవరి 13 ప్రభాతవార్త :** సంక్రాంతి పండుగా సందర్భంగా పతంగుల దుకాణా దారులు చైనా మాంజా దారాలను విక్రయిస్తే చర్యలు తప్పవని పోలీసులు అన్నారు. శనివారం చేవెళ్ల మండల కేంద్రంలోని దుకాణాల్లో తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...పతంగులు ఎగురవేసేటప్పుడు చైనా మాంజాదారాలను వినియోగించడం వల్ల పక్షులకు ప్రాణహానితో పాటు చిన్న పిల్లలకు ప్రమాదం సంభవిస్తుందన్నారు. పతంగులను ఎగురవేయడంలో సాధారణ దారాలను ఉపయోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆకులమైలారం రేషన్ డీలర్‌గా సునీతప్రభాకర్



రేషన్‌షాపును ప్రారంభించిన సర్పంచ్ కళమ్మరాజు, పిఎసిఎస్ చైర్మన్ చంద్రశేఖర్

**కందుకూరు, జనవరి 13, ప్రభాతవార్త:** చౌకదరల దుఖానాల నిర్వాహకులు ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని కందుకూరు పిఎసిఎస్ చేర్మెన్ డి చంద్రశేకర్, అకులమైలారం సర్పంచ్ గొరిగె కళమ్మరాజు లు సూచించారు. శనివారం అకులమైలారం గ్రామంలో రేషన్ షాపు నెంబర్ 20కి రేషన్‌డీలర్‌గా సూర సునీత ప్రభాకర్‌లు నియమితులైనారు. ఈ సందర్భంగా రేషన్‌షాపును ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతు గతంలో ఇక్కడ పనిచేసిన రేషన్‌డీలర్ అనమోని నారప్ప రాజీనామా చేయడంతో ఖాళీఏర్పడింది. సంవత్సరాల కాలంగా పక్కగ్రామానికి చెందిన డీలర్ సరకులను పంపిణీ చేసేవారు. మేజర్ గ్రామపంచాయతీ అయిన అకులమైలారంలో వినియోగదారుల సంఖ్య అధికంగా ఉన్నదని స్థానికంగా రేషన్ డీలర్ లేకపోవడం వలన వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నారని ఈ విషయాన్ని స్తానిక ప్రజా ప్రతినిదులు అధికారుల దృష్టికి తీసుకు వెల్లడంతో గ్రామానికి చెందిన మహిళ అభ్యర్తికి ఈ బాధ్యతలు అప్పగించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎడ్ల రాం రెడ్డి, మాజీ సర్పంచ్ డి నందీశ్వర్, మాజీ ఉపసర్పంచ్ పొన్నఅంజయ్య, జి రాజు, సురేష్, రాజేందర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, వీరేష్, మహేందర్, శంకర్‌తిరుపతయ్య, గండికోట యాదయ్య, నరసింహ్మా, రావులజంగయ్య, అండేకార్‌సురేందర్, సురేష్, అచ్చనపాండు, జంగయ్య, రమేష్, మైసయ్య, నవాజ్, తదితరులు పాల్గొన్నారు.

## సురంగల్‌లో అయోధ్య రాముని అక్షింతల వితరణ



అయోధ్య రాముని అక్షింతల వితరణ చేస్తున్న గ్రామ పెద్దలు

**మొయినాబాద్, జనవరి 13 ప్రభాతవార్త:** అయోధ్యలోని రామ మందిరం నుంచి తీసుకువచ్చిన అక్షింతల వితరణ కార్యక్రమాన్ని శనివారం మండలంలోని సురంగల్ గ్రామంలో గడప గడపకు చేపట్టారు. మండల పరిధిలోని సురంగల్ గ్రామంలో పార్టీలకు, రాజకీయాలకు అతీతంగా రామభక్తులంతా ఒక తాటిపైకి వచ్చి గ్రామంలో గడప గడపకు తిరిగి స్వామి వారి అక్షింతలు అందజేశారు. అంతకు ముందు గ్రామంలోని ఆంజనేయ స్వామి వారి ఆలయ సన్నిధిలో అక్షింతలు ఉంచి పూజలు చేశారు. శ్రీరాముడి భక్తి పాటలు పాడుతూ జై శ్రీరాం నినాదంతో ఊరేగింపు నిర్వహించారు. అయోధ్య శ్రీరాముని అక్షింతలు తమకు అందడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నామని స్థానిక ప్రజలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఈగ పెద్ద వెంకట్‌రెడ్డి, నిర్దుల మహేందర్ రెడ్డి, అవుసుల భాస్కరా చారి, గుమ్మళ్ల సీతారాంరెడ్డి, కందికొండ మల్లేష్, యాలాల గౌతం రెడ్డి, పోతుల ప్రభుదాస్, కొంగరి నారాయణరెడ్డి, కందికొండ ప్రశాంత్‌గౌడ్, ఈగ మాణిక్‌రెడ్డి, ఈగ మహేష్‌రెడ్డి, దుర్గం పాండు యాదవ్, బేగరి పెద్ద రాజు, కోమటి వేణుగుప్త, చేగూరి మధుసూధన్ గౌడ్, గాండ్ల శ్రీకాంత్, బొర్ర సందీప్‌కుమార్, బేగరి వినోద్‌కుమార్, బొర్ర శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటికి పథకాలు అందుతాయి

**జిల్లెడు చౌదరిగూడ, జనవరి 13,(ప్రభాతవార్త):** కేంద్ర ప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటికి అందుతున్నాయని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు కమ్మరి భూపాలచారి అన్నారు. శనివారం జిల్లెడు చౌదరిగూడ మండలంలోని వీరన్నపేట, వనంపల్లి గ్రామాల్లో వికసిత్ భాతర్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి పథకాన్ని అర్హులకు అందించేందుకు ప్రధాని నరేంద్రమోడి ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. ఇప్పటికే అనేక పథకాలను ప్రవేశ పెట్టి అమలు పరిచినట్లు ఆయన వివరించారు.బీజెపి మండల అధ్యక్షుడు బోయ కుర్మయ్య, మహేష్, చంద్రశేఖర్, హరీష్, నవీన్, గోపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న భూపాలచారి



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న శ్యాంసుందర్‌రెడ్డి

## యువత చెడు వ్యసనాలపై వ్యామోహం వదిలి క్రీడలను ఆస్వాధించాలి

### పీపీఎల్ క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన శ్యాంసుదర్‌రెడ్డి

**కొత్తూర్, జనవరి 13, ప్రభాతవార్త :** యువత చెడు వ్యాసానాలను వదిలి క్రీడలను ఆస్వాదించాలని ట్రబుల్ షూటర్ మాజీ జడ్పీటీసీ శ్యాంసుందర్‌రెడ్డి అన్నారు. కొత్తూర్ మండలంలోని పెంజర్ల గ్రామంలో ఉపసర్పంచ్ పాముల రమేష్, మాజీ ఉపసర్పంచ్ కుమ్మరి రమేష్, నందిగామ సుధాకర్, శంకర్, వనం జంగయ్య, యుగేందర్‌రెడ్డి, ప్రవీణ్, సూర్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పీపీఎల్ క్రికెట్ టోర్నమెంట్‌లో ముఖ్య అతిథిగా ట్రబుల్ షూటర్ మాజీ జడ్పీటీసీ మామిడి శ్యాంసుందర్‌రెడ్డి పాల్గొని క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... యువత చెడు వ్యాసానాలపై వ్యామోహం వదిలి క్రీడల పట్ల ఆసక్తి చూ పాలన్నారు. అలాగే విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని, అందుకు తల్లిదండ్రులు కూడా సహకరించాలని కోరారు. క్రీడల పట్ల శరీరం దృడత్వంతో పాటు మానసిక ఉల్లాసంగా ఉండడానికి దోహదపడు తుందన్నారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచులు వనం బాల్‌రాజ్, శంకరయ్య, గ్రామస్థులు మామిడి కృష్ణా రెడ్డి, కుమ్మరి పోచయ్య, క్రీడాకారులు తదితరులు ఉన్నారు.

## అందరి జీవితాల్లో వెలుగులు నింపాలి

### సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన మాజీ జడ్పీవైస్ చైర్మన్ నవీన్‌రెడ్డి

**నందిగామ, జనవరి 13, ప్రభాతవార్త :** శుభకృత్‌నామ సంవత్సరంలో మూడు రోజులపాటు జరుపుకుంటున్న సంక్రాంతి పర్వదినాలను పురస్కరించుకుని ఉమ్మడి మండలాల మాజీ జడ్పీవైస్ చైర్మన్ నవీన్‌రెడ్డి షాద్‌నగర్ నియోజకవర్గ ప్రజలకు మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంక్రాంతి పర్వదినం ప్రజలకు సకల భోగభాగ్యాలు సిరిసంపదలు కలిగి సుఖసంతోషాలతో వెలుగొందాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అధికారులకు ప్రజాప్రతినిధులకు అభిమానులకు శ్రేయోభిలాషులకు మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.

## యువతపైనే దేశ భవిష్యత్తు

### మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి



కేశంపేటలో క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి

**నందిగామ, జనవరి 13, ప్రభాతవార్త :** యువతపైనే దేశభవిష్యత్తు ఆధారపడి ఉందనే సందేశమిచ్చిన స్వామి వివేకానంద స్ఫూర్తితో యువత చదువులతోపాటు క్రీడల్లో రాణించి సమాజానికి దేశానికి మంచి పేరు తేవాలని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్‌రెడ్డి సూచించారు. శనివారం రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలం అల్వాల, మగలిగూడ పొట్టోని గూడ గ్రామాల్లో ఆయన క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ యువకులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలన్నారు. క్రీడలవల్ల యువకుల్లో స్నేహ సంబంధాలను పెంపొందించడంతోపాటు శారీరక మానసిక ఉల్లాసాన్ని ఇస్తుందన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రమశిక్షణక్రమశిక్షణతో మెలిగి బంగారు బాటలో పయణించాలన్నారు. మకర సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని షాద్‌నగర్ నియోజకవర్గ ప్రజలందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వీరేశం, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జగదీష్ అప్పు, కాంగ్రెస్ పార్టీ నాయకుల సురేష్‌రెడ్డి, శ్రీధర్‌రెడ్డి వెంకటేష్ నరేష్ మధు పాండు శ్రీశైలం జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎదురెదురుగా రెండుబైకులు ఢీ ఒకరి మృతి

**పూడూరు, జనవరి 13, ప్రభాతవార్త :** ఎదురెదురుగా వస్తున్న రెండుబైకులు ఢీ కొట్టిన ఘటనలో ఓవ్యక్తికి తీవ్రగాయాలై మృతిచెందిన సంఘటన హైద్రాబాద్,బీజాపూర్ జాతీయ రహదారిపై వికారాబాద్ జిల్లా సోమన్‌గుర్తి గేట్ సమీపంలో చోటుచేసుకుంది.చెన్‌గోముల్ ఎస్‌ఐ గిరి కథనం ప్రకారం పూడూరు మండలం పరిధిలోని సోమన్‌గుర్తి గ్రామానికి చెందిన గజ్జల సాయికుమార్ (29) అనేవ్యక్తి డ్రైవర్‌గా పనిచేస్తూ జీవనం గడుపుతున్నాడు.అయితే శుక్రవారం రాత్రి సుమారు 7.30 గంటల ప్రాంతంలో తన సొంత పనుల నిమిత్తం పెద్ద ఉమ్మెంతాల్ గ్రామానికి ఎపి28,ఎటి 6707 నెంబరుగల్ల సొంతబైక్‌పై వెళ్లి తిరిగి వస్తుండగా మార్గమధ్యలో సోమన్‌గుర్తి గేట్ సమీపంలోకి రాగానే ఎదురునుండి అతివేగంగా వస్తున్న టిఎస్ 34.బి 2417 నెంబరు గల్ల బైక్ ఢీ కొట్టింది.దీంతో సాయికుమార్‌కు తీవ్ర గాయాలు కాగా,చికిత్స నిమిత్తం పరిగి ప్రభుత్వాసుపత్రికి తరలించారు.అయితే సాయికుమార్ అప్పటికే మృతిచెందనట్లు వైద్యులు నిర్ధారించారు.మృతుడికి భార్య అనిత,ఇద్దరు పిల్లలు ఉన్నారు.మృతిడి భార్య పిర్యాదు మేరకు చెన్‌గోముల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## అభివృద్ధి పనులే ప్రజల గుండెల్లో స్థిరంగా నిలిచిపోతాయి: వైస్‌ఎంపీపీ జక్కు అనంతరెడ్డి

**ఆమనగల్లు, జనవరి13, ప్రభాతవార్త:** ప్రజాప్రతినిధులు పదవులు సల్పకాలమేనైనా వారు చేసే అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతాయని మండల వైస్ ఎంపీపీ జక్కు అనంతరెడ్డి అన్నారు. గెలుపోటములు సర్వసాధారణంగా స్వీకరించి గెలుపొందిన ప్రజాప్రతినిధులు నిస్వా ర్థమైన సేవలందించి ప్రజల మన్ననలను పొందాలని సూచించారు. ఆమనగల్లు మండలం మంగళపల్లి గ్రామంలో శనివారం వైకుంఠ ధామానికి నీటిపైపులైన్ పనులను ప్రారంభించారు. జక్కు అనంతరెడ్డి మండల పరిషత్ నిధులు రూ. 1.75 లక్షలు కేటాయించారు. దీంతో గ్రామసర్పంచ్ నర్సింహ్మారెడ్డితో కలిసి పైప్‌లైన్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈసందర్భంగా జక్కు అనంతరెడ్డి మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి సాధిస్తేనే దేశం అభివృద్ధి పథంలో పయనిస్తుందన్నారు. ప్రజలు ఇచ్చిన అవకాశాలను ప్రజాప్రతినిధులు సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ప్రజాప్రతినిధులు సమన్వయ్యంతో మెలుగుతూ ప్రజావసరాలను, గ్రామాలాభివృద్ధిని సాధించాలని కోరారు.ఉపసర్పంచ్ సాయికుమార్, మాజీ ఎంపీటీసీ జంగయ్య, నాయకులు సురేందర్‌రెడ్డి, అంతయ్య, కొండల్‌యాదవ్ తదితరులు ఉన్నారు.



నీటిపైప్ లైన్ పనులను ప్రారంభిస్తున్న వైస్‌ఎంపీపీ జక్కు అనంతరెడ్డి




డిసిఎం అండ్ లారీ అసోసియేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన నిరసన ర్యాలీ

## కేంద్ర నూతన మోటారు వాహన చట్టాన్ని ఉపసంహరించాలి

శంకర్‌పల్లి, జనవరి 13 ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువస్తున్న మోటారు వాహన చట్టాన్ని వెంటనే ఉపసంహరించుకోవాలని డిసిఎం అండ్ లారీ అసోసియేషన్ అధ్యక్షుడు జి.లక్ష్మయ్య కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డ్రైవర్ల జీవితాలతో ఆడుకునే ఈ కొత్త చట్టాన్ని వెనక్కి తీసుకునే వరకు ఆందోళన విరమించేది లేదని తెలిపారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం నాడు శంకర్‌పల్లి పట్టణంలో నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా లక్ష్మయ్య మాట్లాడుతూ కొత్త మోటారు వాహన చట్టం ఉపసంహరించుకోకపోతే ఎక్కడి వాహనాలు అక్కడే దేశ వ్యాప్తంగా నిలిచిపోతాయని అన్నారు. రాత్రి పగలు తేడా లేకుండా ప్రజలకు అవసరమైన సరుకులను నిత్యం చేరవేస్తూ, రోజుల తరబడి కుటుంబాలకు దూరంగా ఉంటూ చాలీ చాలని జీతాలతో జీవిస్తున్న తమపై కొత్త కొత్త చట్టాన్ని ప్రయోగించడం దారుణమని అన్నారు. ప్రమాదాలకు గురైతే పదేళ్ల జైలు శిక్ష, ఏడు లక్షల జరిమాన విధిస్తామని కొత్త చట్టంలో పేర్కొనడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. డ్రైవర్లపై గుదిబండగా మారిన ఈ చట్టాన్ని వెంటనే విరమించుకోవాలని లేదంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శంకర్‌పల్లి డిసిఎం అండ్ లారీ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ ఎం.రమేష్, ప్రధాన కార్యదర్శి మధుసూధన్‌రెడ్డి, జాంగీర్, రాఘవేందర్‌రెడ్డి, సలహాదారులు రాజు గౌడ్, రాఘవేందర్, అజీమ్, ఆరిఫ్, భారీ ఎత్తున డ్రైవర్లు పాల్గొన్నారు.

## అక్షింతల రాకతో... పరవశించిన శ్రీనివాసకాలనీ



శ్రీనివాసకాలనీలో అక్షింతలు పంపిణి చేస్తున్న వైస్ చైర్మన్ భీమనపల్లి దుర్గయ్య

**ఆమనగల్లు, జనవరి13, ప్రభాతవార్త:** అయోధ్య రామమందిరం ప్రారంభోత్సవం పురష్కరించుకుని భక్తులకు దేశవ్యాప్తంగా జరుగుతున్న అక్షింతల పంపిణి ఆమనగల్లు పట్టణంలో భక్తిశ్రద్దల మధ్య ఘనంగా జరుగుతున్నాయి. శ్రీరామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్టు ఆధ్వర్యంలో జరుగుతున్న ఇంటింటికి రాములోరి అక్షింతల కార్యక్రమం విజయవంతం సాగుతుంది. శనివారం పట్టణంలోని శ్రీనివాసకాలనీలో పంపిణి కార్యక్రమం నిర్వహించారు. మున్సిపాలిటీ వైస్ చైర్మన్, స్థానిక కౌన్సిలర్ భీవనపల్లి దుర్గయ్యల ఆధ్వర్యంలో స్థానిక హనుమాన్ దేవాలయం నుండి అక్షింతలను ఊరేగింపుగా తీసుకువచ్చి భక్తులకు పంచిపెట్టారు. పవిత్రమైన అక్షింతలకు మహిళలు మంగళహారతులతో ఎదురేగి వాటిని భక్తిశ్రద్దల మధ్య స్వీకరించారు. వైస్ చైర్మన్ భీమనపల్లి దుర్గయ్య ఆధ్యాంతం వెంట ఉండి గడప గడపకు అక్షింతలను పంపిణి చేశారు.అంతకు ముందు హనుమాన్ దేవాలయంలో దుర్గయ్య దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కోఆప్షన్ మెంబర్ మేడిశెట్టి శ్రీధర్, దొంతు సత్యనారాయణ, మనోహర్, కాలనీవాసులు ఇల్లెందుల జగన్, గాజుల సత్యరాములు, ఎస్, తిరుపతిరెడ్డి, నర్సింహ్మా, అల్వాల్‌రెడ్డి, నర్సింహ్మాగుప్తలు పాల్గొని భజనలు, శ్రీరామనామ కీర్తినలతో ఊరేగింపుగా బయలుదేరి అక్షింతలను పంపిణి చేశారు. జనవరి22న అయోధ్య రామమందిరంలో రామలాల ప్రాణ ప్రతిష్ట సంధర్భంగా ఐదు దీపాలు వెలిగించి శ్రీరామున్ని స్మరించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సుమతీ, కృష్ణవేణి, హేమ, పుష్పమ్మ, చంద్రకళ, సంతోష, మంజుల, శ్రీదేవి, పల్లవి, లక్ష్మి, ధనమ్మ, రాధిక తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు స్నేహసంబంధాలను పెంపొందిస్తాయి

### సంఘు సేవకులు పాపిశెట్టి రాము



క్రికెట్ టోర్నీ ప్రారంభ సమావేశంలో మాట్లాడుతున్న సంఘు సేవకులు పాపిశెట్టి రాము

**ఆమనగల్లు, జనవరి13, ప్రభాతవార్త:** క్రీడలు దేహధార్యుడ్యాన్ని పెంపొందించడమే కాకుండా స్నేహసంబంధాలను బలోపేతం చేస్తాయని ప్రముఖ సంఘు సేవకులు, లయన్స్‌క్లబ్ ఉపాధ్యక్షులు పాపిశెట్టి రాము అన్నారు. క్రీడలతో అంతర్జాతీయ ఖ్యాతీ సంపాధించవచ్చుని, ఆటలపోటీలలో యువత ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభాపాటవాలను ప్రదర్శించాలని ఆయన సూచించారు. గ్రామీణ ప్రాంతాలలో ప్రతిభ కల్గిన క్రీడాకారులెందరో ఉన్నారని, వారికి సరైన సౌకర్యాలు లేక మరుగునపడిపోతున్నారని రాము అన్నారు. ఆమనగల్లు పట్టణంలోని అయ్యప్పకొండ సమీపంలోని క్రీడా మైదానంలో శనివారం ఆమనగల్లు ప్రీమియం లీగ్ సీజన్-1 క్రికెట్ టోర్నమెంట్‌ను పాపిశెట్టి రాము ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం క్రీడల విశిష్టతను వెళ్ళిబుచ్చుతూ అందివచ్చిన అవకాశాలను క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. స్నేహసంబంధమైన వాతావరణంలో క్రీడాకారులు ఆటలలో పాల్గొనాలని సూచించారు. గెలుపోటములు క్రీడలలో సర్వసాధారణమని, ఓటమితో క్రుంగిపోకుండా గెలుపు కోసం ప్రయత్నాలు సాగించాలని పాపిశెట్టి రాము తెలిపారు. కార్యక్రమంలో నిర్వహకులు టిల్లుయాదవ్, శివ, సూర్య, కొమ్ము ప్రసాద్, సైదులు, గణేశ్, నరేష్, అశోక్, గోపి, గోరటి దేవేందర్, ఒగ్గు మహేశ్, పూసలి భాస్కర్, మల్లేశ్, కృష్ణ, రాజు ఉన్నారు.

## మారుమ్రోగిన శ్రీరామనామస్మరణం



మార్కేండేయ దేవాలయం నుండి అక్షింతలను తీసుకువస్తున్న కౌన్సిలర్ దివ్యశ్రీకాంత్

**ఆమనగల్లు, జనవరి13, ప్రభాతవార్త:** ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని 6వవార్డులో శనివారం శ్రీరామనామస్మరణ మారుమ్రోగింది. శ్రీరామజన్మభూమి క్షేత్ర ట్రస్టు ఆధ్వర్యంలో జరుగుతున్న అయోధ్య రామమందిరం అక్షింతల పంపిణి కార్యక్రమం వార్డులో ఘనంగా ప్రారంభమైంది. పంపిణి కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ మెండెం దివ్య శ్రీకాంత్‌సింగ్ ముఖ్య అథిగా హాజరై ఇంటింటికి వెళ్ళి భక్తులకు అయోధ్య రాముని అక్షింతలను అందజేశారు. అంతకు ముందు గుర్రంగుట్ట మార్కేండేయ దేవాలయంలో కౌన్సిలర్ దివ్యశ్రీకాంత్‌సింగ్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఊరేగింపుగా బయలుదేరుతూ అక్షింతలను పంపిణి చేశారు. భక్తులు దొంతు సత్యనారాయణ, మనోహర్, పాలాది శ్రీను, చుక్కాని శ్రీశైలం, పాలోజు బ్రహ్మం, తోట ఆనంద్, జెజ్జాయిల ఆనంద్, తోట మల్లేశ్, భద్రయ్య, వెంకటేశ్వర్లుల బృందం శ్రీరాముని నామస్మరణతో భజనలు, గీతాలు ఆలపిస్తూ ఊరేగింపు నిర్వహించారు. అక్షింతల పంపిణి కార్యక్రమంతో 6వ వార్డులో ఆధ్యాత్మిక వాతావరణం సంతరించుకుంది. ఐదువందల సంవత్సరాల శ్రీరాముని భక్తుల కల జనవరి22న నెరవేరబోతుందని, ఆరోజు శ్రీరాములల్లా ప్రాణప్రతిష్ట మహోత్సవం సంధర్భంగా 5జ్యోతులు వెలిగించి పండుగను ఘనంగా జరుపుకోవాలని కౌన్సిలర్ దివ్యశ్రీకాంత్‌సింగ్ భక్తులకు సూచించారు.



అయోధ్య అక్షింతలు ఊరేగింపుగా తీసుకువెళ్లున్న గ్రామస్తులు

## అయోధ్య అక్షింతలు ఊగేగింపు

**జిల్లెడు చౌదరిగూడ, జనవరి 13,(ప్రభాతవార్త):** జిల్లెడు చౌదరి గూడ మండలంలోని గాలిగూడ గ్రామంలో శనివారం అయోధ్య నుంచి వచ్చిన అంక్షతలను ఊరెగింపు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో భజనలతో ఊరెగింపు నిర్వహించి భక్తులు భజనలు చేశారు. అయోధ్య శ్రీరామచంద్రుని అంక్షింతలు గ్రామంలో ఊరెగింపు నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని గ్రామస్తులు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పండగకు ఊరెళ్తున్నారా.. తస్మాత్ జాగ్రత

### ఆదిభట్ల ప్రజలకు పోలీసుల సూచనలు

**ఆదిభట్ల జనవరి13,ప్రభాతవార్త :** సంక్రాంతి పండుగ సం దర్భాంగా ఆదిభట్ల పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాల ప్రజలకు పోలీసులు పలు సూచనలు చేశారు.ఆటోకు మైకు అమర్చి ఊరు ఊరు తిరిగి దండోరా వేయించారు.ముఖ్యంగా సొంత గ్రామాలకు వెళ్లే వారు ఇంట్లో ఎటువంటి నగలు డబ్బులు ఉంచకూడదని సూ చించారు. విలువైన వస్తువులను దొంగల బారిన పడకుండా బ్యాం కు లాకర్లలో పెట్టుకోవాలని కోరారు.ఎవరైనా అనుమానాస్ప దంగా కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. అలాగే ఊరికి వెళ్తున్నాం అంటూ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టడం చేయకూడదని,ఇంటి తాళం బయటికి కనిపించకుండా చూసుకోవాలని తెలిపారు.అలాగే గ్యాస్ సిలిండర్ ఆఫ్ చేయడం మర్చిపోవద్దు వీలైతే సిసి కెమెరాలు అమర్చి మొబైల్ అనుసంధానం చేసుకోవాలని తెలిపారు

## తాడిపర్తిలో టిపిఎల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం



క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న దృశ్యం

**యాచారం జనవరి13,ప్రభాతవార్త :** యాచారం మండల పరిది లోని తాడిపర్తి గ్రామంలో టిపిఎల్-6 క్రికెట్ టోర్నమెంట్‌ను సర్పంచ్ దూస రమేష్,ఎంపిటిసి బాబు,పిఎసిఎస్ డైరెక్టర్ శశికళ సత్యనారాయణ,వార్డు సభ్యులతో కలిసి ప్రారంభించారు.మొదటి బహుమతి గెలిచిన జట్టుకు పిఎసిఎస్ డైరెక్టర్ శశికళ సత్యనారాయణ 30వేల రూపాయలు బహుకరించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ ,ఎంపిటిసి ,డైరెక్టర్లు మాట్లాడుతూ...గ్రామీణ ప్రాంతాలలోని యువకులలో ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీయడంలో క్రికెట్ టోర్నమెంట్ దోహదపడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రనిధులు,తదితరులు పాల్గొన్నారు.

## నందివనపర్తిలో అక్షింతలు పంపిణీ



నందివనపర్తిలో అక్షింతలు,జెండాలు పంపిణీ చేస్తున్న మాజీ సర్పంచ్ తదితరులు

**యాచారం జనవరి13,ప్రభాతవార్త :** ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ఉల్లాసం మానవ మనగడ సాధ్యమని నందివనపర్తి మాజీ సర్పంచ్ రాయికంటి విజయ్ కుమార్ తెలిపారు.శ్రీరామ మందిర ప్రారంభోత్సవం కోసం దేశ ప్రజలంతా ఎంతో ఉత్సాహంగా ఎదురుచూస్తున్నారని వారికి కోసం గ్రామాలలో అక్షింతలు ,కాషాయం జెండాలను పంపిణీ జోరుగా జరుగుతుంది.శనివారం మండల పరిధిలోని నందివనపర్తి గ్రామంలో మాజీ సర్పంచ్ విజయ కుమార్ ఆధ్వర్యంలో ఇంటి ఇంటికి అక్షింతలు కాషాయ జెండాలను పంపిణీ చేశారు.ర్యాలీగా బయలు దేరిన వారికి గ్రామంలోని ప్రజలు మహిళలు మంగళహారతులతో ఘనంగా స్వాగతం పలికారు.యువకులు ,గ్రామపెద్దలుపాల్గొన్నారు.

## అంకుశాపూర్‌లో అయోధ్య రాముడి అక్షింతల పంపిణీ



అయోధ్య రాముడి అక్షింతలకు పూజలు చేసి ఇంటింటీ పంపిణీకి శ్రీకారం చుట్టిన స్థానిక నాయకులు

**ఘట్‌కేసర్ రూరల్, జనవరి 13, ప్రభాత వార్త:** ఘట్‌కేసర్ మండలం అంకుశాపూర్ గ్రామంలో శనివారం ఇంటింటీకీ అయోధ్య రాముడి అక్షింతల వితరణ కార్యక్రమం జరిగింది. స్వామి వివేకానంద అసోసియేషన్ సభ్యులతో పాటు స్థానిక నాయకులు శ్రీ స్పటిక శివ లింగేశ్వరాలయంలో పూజలు చేసిన అనంతరం ఇంటింటీకి తిరిగి రాముడి అక్షింతలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో ఉద్యమాల అనంతరం రామాలయం నిర్మాణం కావడం హిందూజాతి గర్వించదగ్గ విషయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సొసైటీ వైస్ చైర్మన్ ఏలిమినేటి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా బీజేపీ దళితమోర్చా అధ్యక్షుడు, మాజీ ఎంపీటీసీ కరుణాకర్, కె. బుచ్చయ్య, మండల బీజేపీ అధ్యక్షుడు చలువాది ప్రవీణ్‌రావు, నాయకులు గుండ్ల బాల్‌రాజ్, బద్దం నర్సింహరెడ్డి, బొబ్బలి శ్రీనివాస్ రెడ్డి, మాజీ వార్డు సభ్యుడు పిట్టల రాజు ముదిరాజ్, అట్ల నర్సింహ రెడ్డి, బి. మహేందర్, గుండ్ల శ్రీనివాస్, సురేశ్, మేడబోయిన బాల్‌రాజ్, మేడబోయిన నర్సింహ ముదిరాజ్, గడ్డం శ్రీశైలం, స్వామి వివేకానంద అసోసియేషన్ అధ్యక్షుడు వై. రణధీర్ రెడ్డి, బొబ్బలి సాయినాథ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నీటి బకెట్‌లో పడి చిన్నారి మృతి

**కొత్తూర్, జనవరి 13, ప్రభాతవార్త :** అభం శుభం తెలియని 16నెలల పియూస్ అనే చిన్నారి నీటి బకెట్‌లో పడి మృతి చెందింది. కొత్తూర్ పురపాలికలో శనివారం చిన్నారి పియూస్ ఆడుకుంటూ ప్రమాదవశాత్తు నీల బకెట్‌లో పడి మృతి చెందింది. దీంతో కుటుంబంలో విషాదం నెలకొంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.... బీహర్ రాష్ట్రానికి చెందిన ధర్మేందర్ చోబె హారతి దంపతులు బతుకుదెరువు కోసం కొత్తూర్‌లోని ఓ ప్రైవేట్ టెక్స్‌టైల్స్ కంపెనీలో పనిచేస్తూ గత 20ఏళ్లుగా ఇక్కడే స్థిరపడిపోయారు. వీరికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. మధ్యాహ్నం కుటుంబ సభ్యులు ఇంటి పనుల్లో ఉండగా పెద్ద కూతురూడుకుంటూ ప్రమాదవశాత్తు అక్కడే ఉన్న నీటి బకెట్‌లో పడింది. బకెట్ నిండా నీళ్ల ఉండడంతో అందులో మునిగి చిన్నారి ప్రాణాలు కోల్పోయింది. కొద్దిసేపటి తర్వాత తల్లిదండ్రులు చిన్నారి కోసం ఎంత వెతికిన కనిపించకపోవడంతో బయటకు వచ్చి చూడగా చిన్నారి బకెట్‌లో మునిగి మృతి చెందిందని స్థానికులు తెలిపారు.



మృతి చెందిన చిన్నారి పియూస్ వద్ద రోదిస్తున్న కుటుంబసభ్యులు